

APTEL/26/A2902

గ్లోబల్ వార్త

తెలుగు దినపత్రిక



సంపుటి : 01 | సంచిక : 72 | 03 - 11 - 2026 | మంగళవారం | పేజీలు : 6 | వెల : 09 /-

Published In Srikakulam , Vijayanagaram , Vishakapatnam, Araku , Anakapalli , Kakinada , Narasapuram, Amalapuram, Rajamundry, Eluru , Machilipatnam , Vijayawada



ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు సుప్రీం అనుమతి

న్యూఢిల్లీ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : దీపావళి నేపథ్యంలో న్యూఢిల్లీలో పర్యావరణ హిత గ్రీన్ క్రాకర్స్‌ను కాల్చేందుకు సుప్రీంకోర్టు తాజాగా అనుమతించింది. నవంబర్ 7, నవంబర్ 8 తేదీల్లో గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతిస్తూ జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఆ రెండు రోజుల్లో ఉదయం 6 – 7 గంటల మధ్య, మళ్లీ రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య మాత్రమే ఈ టపాసులను కాల్చేందుకు అనుమతిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై గతవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. పూర్తిస్థాయి నిషేధం విధించేందుకు నిరాకరించింది. నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని కూడా సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. పదే పదే మార్గదర్శకాలు జారీ చేసినంత మాత్రాన ప్రయోజనం ఉండదని, హాస్యాస్పదంగా మారుతుందని పేర్కొంది. 'ప్రజల సెంటీమెంట్స్‌ను అర్థం చేసుకున్నాము. పూర్తిస్థాయి నిషేధం విధించలేము. కానీ ఆ స్థాయి కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి సృష్టించవద్దు' అని కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీకి కోర్టు స్పష్టం చేసింది. టపాసుల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమనిఈ సందర్భంగా కోర్టు అభిప్రాయపడింది. టపాసుల విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రముఖ క్రీడాకారులు, సెలబ్రిటీల సాయం తీసుకోవాలని కూడా సూచిం చింది. టపాసుల వల్ల పర్యావరణానికి కలిగే నష్టం, తలెత్తే అనారోగ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొంది.


ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది

సాయం అందించండి : చంద్రబాబు

- అర్నబ్ తుపాను నష్టం అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్రబృందం
- కేంద్రబృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- అర్నబ్ తుపాను వల్ల ప్రాథమికంగా రూ.4,526 కోట్ల నష్టం వాటిల్లినట్టు వెల్లడి
- రాష్ట్రానికి త్వరితగతిన సాయం అందించాలని కేంద్ర బృందానికి సీఎం విజ్ఞప్తి
- ఒకవైపు కరవు, మరోవైపు తుపానులతో ఏపీ ఇబ్బందులు పడుతోందని వెల్లడి


అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : అర్నబ్ తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.4,526 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందంతో సోమవారం ఆయన సమావేశమై పరిస్థితిని వివరించారు. ఈ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సమాచారం అందిన వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ), ఆధునిక టెక్నాలజీని





మిగతా 10లో...

సమర్థంగా ఉపయోగించుకోవడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను వెంటనే కేంద్రానికి పంపించాం" అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో వంటి తీవ్ర కరవు పరిస్థితులు నెలకొంటే, మరోవైపు కోస్తా ప్రాంతం వరుస తుపానులతో అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్నబ్ తుపాను మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే 'మురసు' రూపంలో మరో తుపాను ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. తుపాను ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు.



'మురసు' తుపాను

కలకలం

ప్రకాశం జిల్లాలో హైఅలర్ట్!


అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. తీర ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తూ, ఇది క్రమంగా బలపడుతోంది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ , రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సోమవారం రాత్రి 8:20 గంటలకు విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం, ఈ తుపాను గత ఆరు గంటలుగా గంటకు 13 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోంది. ప్రస్తుతం ఇది కావలికి కేవలం 70 కిలోమీటర్ల దూరంలో, నెల్లూరుకు 80 కిలోమీటర్లు, ఒంగోలుకు 90 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. బాపట్ల, మచిలీపట్నం పట్టణాలకు 120 నుంచి 170 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. తుపాను తీరం దాటే సమయంలో పెను విధ్వంసం సృష్టించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తీరాన్ని సమీపించే కొద్దీ గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన

పులివెందుల పులి అన్నారు..

ఓటేయకుండా వెళ్లారు : అచ్చెన్న



అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు. ఓటు వేయడానికి వచ్చి, అది కూడా చేయకుండా వెనుదిరిగిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని జగన్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



ఏపీలో పరిషత్ పోరు

ఈ నెల 4,5 తేదీల్లో సెలవు ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : ఏపీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఇప్పుడు రాష్ట్ర యంత్రాంగం మొత్తం పరిషత్ ఎన్నికలపై దృష్టి సారించింది. రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు నవంబర్ 5న పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు, ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రెండు రోజుల

చొరబాటుదారుల ఓట్లు

తొలగించివేస్తాం! : అమిత్ షా

న్యూఢిల్లీ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : దేశంలో చొరబాటుదారుల ఓట్ల వ్యవహారంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో లేని వారి ఓట్లు 3 కోట్లకు పైగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి చొరబాటుదారుల ఓట్లను తొలగించాలా? వద్దా? అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. హైదరాబాద్‌లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ), ఈవీఎంల పనితీరుపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఎన్నికల్లో బీజేపీ విజయాలకు ఎస్ఐఆర్ ప్రక్రియే కారణమంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోందని అమిత్ షా అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ నరేంద్ర మోదీ విజయం సాధించలేదా? అని ప్రశ్నించారు. కొన్నేళ్లుగా దేశంలో బీజేపీకి ప్రజాదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్, ఈవీఎంలపై బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. ఈవీఎంల ద్వారానే బీజేపీ గెలుస్తోందన్న ఆరోపణలపైనా ఆయన స్పందించారు. ఈవీఎంల ద్వారా బీజేపీ గెలుస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎలా అధికారంలోకి వచ్చిందని ప్రశ్నించారు. ఎన్నికల



మిగతా 10లో...

ఫలితాలపై అనుమానాలు వ్యక్తం చేసే ముందు ఈ అంశాలపై చర్చించాలని సూచించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలా? వద్దా? అని అమిత్ షా ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అరాచకత్వాన్ని అంతం చేయాలని అన్నారు. హైదరాబాద్ విముక్తి చరిత్రను ప్రస్తావిస్తూ నిజాం

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం : జగన్



అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు. అయితే, 70 బూత్‌లలో అక్రమాలు జరిగితే, కేవలం 4

దోహా చర్చల నుంచి వెనుదిరిగిన ఇరాన్!

న్యూఢిల్లీ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : అమెరికాతో యుద్ధానికి ముగింపు పలికే దిశగా ఖతార్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న దౌత్య ప్రయత్నాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాతో ఒప్పందం కోసం జరుగుతున్న చర్చల్లో పాల్గొన్న ఇరాన్ ప్రతినిధులు దోహా నుంచి వెనుదిరిగారు. అయితే చర్చల్లో ప్రతిష్ఠంభన కారణంగా వారు వెళ్లిపోలేదని, ఒప్పందానికి సంబంధించిన ముసాయిదా ప్రతిపాదన ప్రస్తుతం వివిధ వర్గాల మధ్య చక్కర్లు కొడుతోందని చర్చల గురించి తెలిసిన ఓ అధికారి వెల్లడించారు. దీనిపై అభిప్రాయాలు సేకరించిన అనంతరం మరో విడత సమావేశం జరిగే అవకాశముందని తెలిపారు. ఆదివారం ఇరాన్ ప్రతినిధులు దోహా నుంచి వెళ్లిపోయినట్లు సోమవారం వెల్లడైంది. మరోవైపు చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఖతార్ మధ్యవర్తుల ద్వారా వాషింగ్టన్‌తో సందేశాల మార్పిడి కొనసాగుతోందని ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ తెలిపారు. దీంతో ఇరాన్ ప్రతినిధుల నిష్క్రమణపై అంతర్జాతీయంగా ఆసక్తి



APTEL/26/A2902

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

సంపాదకీయం

కొంతే గ్రహించాం బ్రౌన్ గొప్పతనం

దేశమైనా చూడు కోశమైనా చూడు' అని ఆర్యోక్తి. మొదటిది లోకజ్ఞానాన్నిస్తే రెండోది భాషా జ్ఞానాన్నిస్తుంది. అలాంటి భాషా సంపదకు భాండాగారాలైన నిఘంటువులు సి.పి. బ్రౌన్ అద్భుతమైన కృషి వల్ల మన తెలుగువారికి సమకూరాయి. 1852లో సి.పి. బ్రౌన్ ఇంగ్లిషు -తెలుగు, తెలుగు--ఇంగ్లిషు నిఘంటువులు అచ్చయ్యాయి. 1806లో మామిడి వెంకయ్య తెలుగు నిఘంటువు రాసినా అది అచ్చవలేదు. దాని ఆధారంగా 1821లో కేంబెల్ డిక్షనరీ వచ్చింది . దీన్ని బ్రౌన్ చూశాడు. దాని మీద 'జెంతూ అని పిలవబడే తెలుగు భాష' అని ఉంది. ఇంగ్లిష్ వాళ్ళు తెలుగుభాషనూ, తెలుగువారినీ 'జెంతూ' అనేవారు. బ్రౌన్ »a wrong word for the Telugu languageμ అన్నాడు. ఆయన ఈ కేంబెల్ డిక్షనరీకి 16 వేలకు పైగా పదాలు చేర్చి తన నిఘంటువు ప్రచురించాడు. 'తెనుగు తెట్టె' 'తెలుగులగని' వంటి పదిహేను పేర్లు పరిశీలించి, చివరికి 'బ్రౌణ్యం' అని పేరు పెట్టి సంస్కృత సంప్రదాయాన్ని గౌరవించాడు. ఆయన తన నిఘంటువులో ఆలోచించి తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఉదాహరణకు 'ర' ఒత్తు 'ఖ' ఆకారంలో ఉంటే అచ్చుకి అడ్డం అని భావించి దానిని 'జ' లాగా మార్చాడు. ఇప్పుడు ముద్రణలో దీన్నే వాడుతున్నాం. 'కోరమాండల్'కి మూలం 'కురుమండలం' అన్నాడు. 'జనని సంస్కృతంబు ఎల్లభాషలకును' అనే వాదం తప్పన్నాడు. "ఇంగ్లిష్‌పై లాటిన్ ప్రభావం ఉన్నట్టే తెలుగుపై సంస్కృత ప్రభావం ఉంది" అన్నాడు. "తెలుగులో అక్షరాలెక్కువ అనే దొరల విమర్శ తప్పు. ఒక్కొక్క ధ్వనికీ ఒక్కొక్క అక్షరం ఉండటమే దానికి కారణం" అన్నాడు. తెలుగుపై ఇంత ప్రేమ చూపిన బ్రౌన్‌కి తెలుగనే భాష ఉందని 1817 వరకూ తెలియదు. ఆయన 1798 నవంబర్ 10న కలకత్తాలో పుట్టాడు. 1816లో ఈస్టిండియా కంపెనీ సివిల్ ఉద్యోగిగా చేరాడు. రెండు భాషలు నేర్చుకోమంటే తెలుగుతో బాటు మరాఠీ ఎంచుకున్నాడు. కానీ తెలుగు మీదే మమకారం పెంచుకున్నాడు. తన 34 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 30 ఏళ్ళు తెలుగుకే సేవ చేశాడు. రిటైరయ్యాక ఇంగ్లండ్ దేశానికి పోయి 1884 డిసెంబర్ 12 న 87వ ఏట కన్ను మూశాడు. తెలుగు భాషకు ఇంత సేవ చేసిన బ్రౌన్ పట్ల మనవాళ్లు తగిన కృతజ్ఞత చూపించారా అంటే ఆధారాలను బట్టి లేదనే అనుకోవాలి. శబ్దరత్నాకరానికి, సూర్యరాయాంధ్ర నిఘంటువుకి మూలం బ్రౌణ్యమే. కానీ అన్యాయంగా శబ్దరత్నాకర కర్త తన పీఠికలో బ్రౌన్ పేరే ప్రస్తావించలేదు. గిడుగు రామ్మూర్తి తన 'శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటు విమర్శనము' వ్యాసంలో, "బ్రౌణ్య నిఘంటువు రచించినవారు పండితులు ప్రఖ్యాత పండితులు, జూలూరు అప్పయ్య పండితులు మొదలైనవారు" అని బ్రౌన్ తన డిక్షనరీలను పండితులతో రాయించాడనే అపోహకు తావిచ్చారు. కానీ బ్రౌన్ పండితులు ఇచ్చిన అర్థాలను గుడ్డిగా స్వీకరించలేదు. ఉదాహరణకు, బ్రౌన్ అర్థాల కోసం రాసిన లేఖకు రావిపాటి గురుమూర్తి శాస్త్రి జవాబు చూడండి. "తమరు 'అలవోక', 'డాబాలు' అనే పదాల అర్థాలడిగారు. 'అలవోక' శబ్దానికి స్వేచ్ఛ, అనిచ్ఛ, అప్రయత్నము, అశ్రమము, కారణము, అని నానార్థాలున్నాయి. సందర్భాన్ని బట్టి గ్రహించాలి. 'డాబా' అనగా వెండితో గాని బంగారుతో గాని చేసిన మొలతాడు యొక్క బిళ్ల. ఉత్తరదేశంలో ఇలాంటి మొలతాడు 4, 5, వరుసలుగా చుట్టి బిళ్ళలతో మొలకు ధరించేవారు. అది డాబా మొలతాడు". అన్నాడు. ఈ గురుమూర్తి శాస్త్రి ఆనాటి ప్రభుత్వ కాలేజీలో పండితుడు. బ్రౌన్ 'అలవోక' పదానికి శాస్త్రి గారి అర్థాలనుగాక, సొంతంగా "ంజూశీతీఅజవశ్రీఎ, ఖఎబంఅఅస్త్రశ్రీఎ, జూశ్రీఖఎటబశ్రీశ్రీఎ, ఘుంఅశ్రీఎ, ఘ్రుతీవశ్రీవంంశ్రీఎ", "వేడుకగా, విలాసముగా, ఆట్లాటగా, అవలీలగా, అలక్ష్యముగా, అసడ్డగా, ఉపేక్షగా" అనే అర్థాలను ఇచ్చాడు. ఇది చాలదా బ్రౌన్ కృషి అర్థం కావడానికి? బ్రౌన్ ఇంగ్లిష్ మన వాళ్లకు అర్థం కాలేదు. ఉదా: 'అత్తి' పదానికి బ్రౌన్ ఏష్టఅం తీవవ ష్ట్రుం అశీ ఖజూజూఘుతీవత్ ఎశ్రీశీంంశీఎం' అంటే సూర్యారాయాంధ్ర నిఘంటు కర్తలు "అత్తిచెట్టు పువ్వులు లేకనే కాయలు కాచును, బ్రౌ," అని ఇచ్చారు. 'నక్కిళ్ళు'కి బ్రౌన్ 'శ్రీశీషనిఘ్రిష' అని ఇస్తే శబ్దరత్నాకరంలో 'పక్కపండ్ల కీళ్ళు' అన్నారు. "ఆంగ్ల భాషలో ప్రావీణ్యమే కాదు, ఆంగ్ల వార్తాపత్రికలోని ప్రతి కాలమ్‌నీ సరిగ్గా అర్థం చేసుకోగలిగే బ్రాహ్మణున్ని నేను చూడలేదు" అని బ్రౌన్ అందుకే అన్నాడేమో! బ్రౌన్ డిక్షనరీలో బొమ్మలు వేయించాలనుకున్నా, మన ముద్రణ అభివృద్ధి చెందలేదు. అయినా 'మహాభారతం'లోని 'శకట వ్యూహం', 'గర్భగృహం' అర్థాల దగ్గర బొమ్మలు వేయించాడు. 'పచ్చ'కి సఫేద పచ్చ, కప్పుపచ్చ, కాటుకపచ్చ.... అంటూ ఎన్ని భేదాలు గీయించాడో! 'మృణ్మయ పాత్ర' దగ్గర 'పాత్ర విశేషం' అని వదిలేస్తే ఏమీ అర్థం కాదని, ఏ పాత్ర ఎట్లా ఉంటుందో చెప్పాలనుకున్నాడు. అటికె, గంగాళం దుత్త కడవ, చెరవ, చట్టి, చెంబు ఇలా వీటన్నిటికీ వరుసగా బొమ్మలు గీయించాడు. బ్రౌన్ ఇంత విస్తృతంగా చేసిన మార్పుల్ని ఏ తెలుగువాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. తెలుగు సామెతలను 1868లో 'ఆంధ్ర లోకోక్తి చంద్రిక' పేరుతో ఎమ్.డబ్ల్యూ. కార్ ప్రచురించాడు. కానీ మొదటగా తెలుగు సామెతల్ని రికార్డు చేసిన వ్యక్తిగా బ్రౌన్ పేరే చెప్పుకోవాలి. తన నిఘంటువుకు చేర్చిన పాద సూచికల్లో ఎన్నో సామెతలను నమోదు చేసాడు. కొన్ని ఆయన నిఘంటువు లోకే చేరలేదు. ఉదా: 'పెద్దాపె దండు మంకెనకు చేటు' సామెతకు ఇంగ్లీష్ అనువాదాన్ని కూడా రాసుకున్నాడు కానీ అచ్చయిన ఆయన డిక్షనరీలోకి 'మంకెన' (ఖ ష్ట్రుఎజూవతీ) పదమైతే వచ్చింది కానీ 'పెద్దాపె' పదం కానీ, ఈ సామెత కానీ రాలేదు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ 'తెలుగు సామెతలు' పుస్తకాన్ని మూడుసార్లు ముద్రించినా (1959, 1965, 1974). వీటిలో బ్రౌన్ సేకరించిన సామెతలు సగం కూడా రాలేదు. బ్రౌన్ కృషిని ఎంత చెప్పినా తక్కువే. 'కాదంబరి' రాసిన బాణభట్టుని 'బాణో చ్ఛిష్టమ్ జగత్సర్వమ్' అన్నాడో పండితుడు. మన భాష సర్వాన్ని 'బ్రౌణోచ్ఛిష్టమ్' అని చెప్పుకున్నా అతిశయోక్తి కాదేమో!



ఎడిటర్ : దొండ్లవాగు భవ్య

లోచర్ల గ్రామంలో ఎమ్మెల్యే బేబీ నాయన, చిన్న శ్రీను ఎన్నికల ప్రచారం

బొబ్బిలి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు, ఉమ్మడి విజయనగరం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), తన కుమార్తె కూటమి జెడ్పీటీసీ అభ్యర్థి మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) తో కలిసి తెర్లాం మండలంలోని గదవ పేట, ఉద్దవోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోనూ పర్యటిస్తూ స్థానిక ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్నారు. తన కుమార్తె సిరమ్మతో పాటు ఎంపీటీసీ అభ్యర్థి జయమ్మ ని ప్రజలకు పరిచయం చేస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామస్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. జెడ్పీటీసీ అభ్యర్థి మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) కు గదవపేట గ్రామం ఎంపీటీసీ అభ్యర్థి జయమ్మ కు, ఉద్దవోలు గ్రామం ఎంపీటీసీ అభ్యర్థి జయమ్మ కు జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ప్రజలతో మమేకమై తమకు మద్దతు అందించాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం టీడీపీ తెర్లాం మండల అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు , ఏఎంసీ చైర్మన్ వెంకట నాయుడు,చేపేన సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చిన్న శ్రీను సోల్జర్స్ పాల్గొన్నారు. అనంతరం తెర్లాం మండలంలోని లోచర్ల గ్రామంలో స్థానిక బొబ్బిలి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) , తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు, ఉమ్మడి విజయనగరం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను),ఆయన కుమార్తె, కూటమి జెడ్పీటీసీ అభ్యర్థి మజ్జి సిరి సహస్ర (సిరమ్మ), ఎంపీటీసీ అభ్యర్థి రెడ్డి గౌరీ నాయుడు లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ , బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) ,బుడా చైర్మన్ తెంటు





లక్ష్మునాయుడు (రాజా) ఆశీస్సులతో కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిగా మజ్జి సిరి సహస్ర (సిరమ్మ), ఎంపీటీసీ అభ్యర్థిగా రెడ్డి గౌరీ నాయుడు ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని అభ్యర్థుల గురించి వివరించారు. గ్రామ అభివృద్ధి, స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ, లోచర్ల గ్రామ ప్రజలు ఈ ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థి రెడ్డి గౌరీ నాయుడు ని, జెడ్పీటీసీ అభ్యర్థి మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) ని గెలిపించాలని కోరారు. అదేవిధంగా, లోచర్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసిన తర్వాతే మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటు అడగడానికి ఈ గ్రామంలో అడుగుపెడతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. లోచర్ల గ్రామానికి ఎత్తిపోతల పథకం ప్రాధాన్యతను వివరిస్తూ, ఈ పథకం పూర్తికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు, మాజీ జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. లోచర్ల గ్రామ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.తన కుమార్తె, జెడ్పీటీసీ అభ్యర్థి మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) కి,ఎంపీటీసీ అభ్యర్థి రెడ్డి గౌరీ నాయుడు కిప్రజలు తమ మద్దతు అందించాలని కోరారు.ఎమ్మెల్యే బేబీ నాయన ఇచ్చిన ఎత్తిపోతల పథకం హామీతో పాటు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నాయకులంతా సమన్వయంతో కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం టీడీపీ తెర్లాం మండల అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ వెంకట నాయుడు,చేపేన సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. లోచర్ల గ్రామ కూటమి అభ్యర్థులు జెడ్పీటీసీ అభ్యర్థి మజ్జి సిరి సహస్ర (సిరమ్మ) ఎంపీటీసీ అభ్యర్థి రెడ్డి గౌరీ నాయుడు ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆరోగ్య జీవనశైలిని అలవాటు చేసుకోండి' : డీఎంహెచ్‌వో విజయలక్ష్మి



పార్వతీపురం, నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : ప్రతీ ఒక్కరు ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేసుకోవాలని డీఎంహెచ్‌వో విజయలక్ష్మి సూచించారు. వెంకంపేట పంచాయతీ పరిధిలోని జిలా ?లవైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవనశైలి, విద్యుత్ ఆదా, నీటి పొదుపు, మంచి ఆహారం తీసుకోవడం, ప్లాస్టిక్ వినియోగం, ఈ వ్యర్థాలు, ఆహార వృ?థాను తగ్గించడం వంటి అంశాలపై ఈ నెల 7 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి, ప్రోగ్రాం అధికారులు ఎం.రవికుమార్‌రెడ్డి, ఏకనాథ్ తదితరులున్నారు.

అభివృద్ధి చేస్తున్నాం.. ఆదరించండి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బొండపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : పల్లెల అభివృద్ధే ప్రధాన ధ్యేయం గా పనిచేస్తున్న టీడీపీని ఆదరించి గెలిపించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం ఆయన జె.గుమడాం గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి పాశల నీరజ, ఎంపీటీసీ అభ్యర్థి లంక వెంకటలక్ష్మిలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అలాగే ఎం.కొత్తవలస, మరువాడ గ్రామాల్లో కూటమి మద్దతుతో పోటీలో నిలిచిన దాసరి అశోక్‌ను పరిచయం చేస్తూ ప్రచారం చేశారు. అలాగే జడ్పీటీసీ అభ్యర్థి సొంత గ్రామమైన దేవుపల్లిలో ఎంపీటీసీ అభ్యర్థి గంట సరోజనిని పరిచయం చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రాపాక అచ్చంనాయుడు, టీడీపీ నాయకుడు కర్రోతు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి డోకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. 'బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రెడ్డి పావని మీ ఊరి మనవరాలు. ఈరోజు మీ ముందుకు వచ్చింది. ఆశీర్వదించి అత్యధిక ఓట్లతో గెలిపించండి' అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. సోమవారం ఆయన మండ లంలోని కొత్తబగ్గాం, కాళంరాజుపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కొత్తబ గ్గాంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మా ట్లాడుతూ.. ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు గ్రామంలో తనకు 400 ఓట్లు మెజార్టీ ఇచ్చారని, అదేవిధంగా ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి రెడ్డి పావని, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, ఎంపీటీసీ అభ్యర్థులు లెంక చంద్రినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కురుపాం (చినరాజా) వీరేష్ చంద్ర దేవ్ కు అడుగడుగునా జననీరాజనం



కురుపాం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : కురుపాం మండలంలో ఎన్నికల ప్రచారంలో కురుపాం మండల జడ్పిటిసి అభ్యర్థి కురుపాం (చినరాజా) వీరేష్ చంద్ర దేవ్ కు జననీరాజనం పలుకుతూ.. జోరు వాన సైతం లెక్కచేయకుండా వీరేష్ చంద్ర దేవ్, స్టేట్ ట్రైకర్ బోర్డ్ మెంబర్ పువ్వల లావణ్య, బిజెపి నాయకులు, జనసేన నాయకులు తో ఉత్సాహంతో జడ్పిటిసి అభ్యర్థి అయిన కురుపాం యువ రాజా వైరిచర్ల వీరేశ్ చంద్ర దేవ్ ప్రజలలో జోష్ నింపుతూ.. ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులతో, కార్యకర్తలతో ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటా ప్రచారం చేస్తూ, ప్రజల మనసులను దోచుకుంటూ ఇంటింటా ప్రచారం కి వెళుతూ, ప్రచారం కు ఒక్క రోజు ఉండటంతో స్పీడ్ పెంచి విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. కురుపాం నియోజకవర్గం,కురుపాం మండలం,కిచ్చాడా ఎంపీటీసీ పరిధిలోని కూటమి అభ్యర్థి మాసేడ సన్యాసిరావు మరియు కురుపాం మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ కూటమి నాయకులు తో కిచ్చాడా పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమం ముమ్మరం చేశారు. గ్రామస్తులను కలుసుకుని స్థానిక సమస్యలు, గ్రామ అభివృద్ధి అవసరాలపై దృష్టి సారిస్తూ జడ్పిటిసి అభ్యర్థి అయిన తనకు, ఎంపీటీసీ అభ్యర్థిలకు మద్దతు ఇవ్వాలని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రెండున్నర సంవత్సరంలలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వీరేష్ చంద్రదేవ్ ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను వీరేష్ చంద్ర దేవ్ ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ల ను కూడా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తనను గెలిపిస్తే కురుపాం మండలాన్ని కురుపాం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే కురుపాం పంచాయతీలో కూటమి నాయకులతో ఎన్నికల ప్రచారం మూడు సెగ్మెంట్ల ఎంపీటీసీలు పాల్గొన్నారు. కురుపాం మండల జడ్పిటిసి అభ్యర్థి కురుపాం చినరాజ వైరిచర్ల వీరేశ్ చంద్ర దేవ్ ని, వారితో పాటు కురుపాం కురుపాంలో ముగ్గురు ఎంపీటీసీలను గెలిపించాలని కోరారు. కురుపాం సెగ్మెంట్ ఎంపీటీసీ 1 గెంబలి నిత్య.. కమలం గుర్తుపై ఓటు వేయాలని , సిగ్మెంట్ 2 ఎంపీటీసీ టెక్కలి దుర్గ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించమని ,అలాగే సెగ్మెంట్ 3 ఎంపీటీసీ దొగ్గ సింహాచలం అమ్మ నీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు.

కురుపాం మండలంలోని 14 ఎంపీటీసీలు కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నాయకులు కోరారు. ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కే కొండయ్య, కోలా రంజిత్, బిజెపి సీనియర్ నాయకులు నడుకూరు దూళికేశ్వరరావు, కురుపాం బిజెపి మండల అధ్యక్షులు గెంబలి ప్రదీప్ కుమార్, ఓబిసి మండల అధ్యక్షుడు పి శ్రీనివాసరావు, ఎం జె పి స్కూల్ చైర్మన్ మరియు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు దొనక మాణిభూషణరావు, యువ మోర్చా అధ్యక్షులు టి రమేష్, ఏఎంసి డైరెక్టర్ ఎన్ పురం శ్రీనివాసరావు,బీజేపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు జి.వంశి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిండుకుండలా జలాశయాలు



ప్రీలేరు / ముంచంగిపుట్టు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పోటెత్తడంతో జలాశయాలు నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. జలాశయాల నీటిమట్టాలు గరిష్ఠస్థాయికి చేరుకోవడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగా జోలాపుట్టు డ్యామ్ నుంచి 20 వేల క్యూసెక్కులు, దుడుమ డ్యామ్ నుంచి 14 వేల క్యూసెక్కుల నీటిని బలిమెల జలాశయంలోకి విడుదల చేస్తున్నారు. బలిమెల జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 1,516 అడుగులు కాగా, ప్రస్తుతం 1,510.5 అడుగులకు చేరింది. ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున బలిమెల జలాశయం నుంచి 34 వేల క్యూసెక్కుల నీటిని గుంటవాడ జలాశయంలోకి విడుదల చేశారు. అయితే గుంటవాడ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,360 అడుగులు కాగా, పంప్డ్ స్టోరేజీ కాపర్ డ్యామ్ పనుల నేపథ్యంలో ఇక్కడ 1,338.5 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించాలన్న జెన్‌కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. ఇక్కడ నీటిమట్టం పెరగకుండా బలిమెల నుంచి వస్తున్న నీటిని గుంటవాడ మెయిన్ డ్యామ్ ద్వారా 26 వేల క్యూసెక్కులు, సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి ద్వారా మరో 8 వేల క్యూసెక్కులు కలిపి మొత్తం 34 వేల క్యూసెక్కుల నీటిని సీలేరు నుంచి డొంకరాయికి విడుదల చేస్తున్నారు. డొంకరాయి పూర్తిస్థాయి నీటిమట్టం 1,037 అడుగులు కాగా, సీలేరు, ఇతర వాగుల నుంచి భారీగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండంతో 1,028.50 అడుగుల నీటిమట్టం స్థిరంగా కొనసాగించాలన్న ఆదేశాలతో 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో 4,300 క్యూసెక్కుల నీటిని పొల్లూరు జలవిద్యుత్ కేంద్రానికి విడుదల చేస్తున్నారు. సీలేరు కాంప్లెక్సులోని జలాశయాలకు వరద ఉధృతి తగ్గుముఖం పట్టేంత వరకు జలాశయాలు ప్రమాదస్థాయికి చేరకుండా నీటి విడుదలను కొనసాగిస్తామని సీలేరు కాంప్లెక్సు సూపరింటెండెంట్ ఇంజనీర్ జాకీర్ హుస్సేన్ సోమవారం తెలిపారు. జోలాపుట్టు జలాశయం నుంచి వరదనీరు అధికంగా విడుదల చేస్తున్న తరుణంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దు వంతెన ప్రమాదకరంగా తయారైంది. దీంతో ఆ వంతెన పైనుంచి ప్రస్తుతం రాకపోకలను ఇరురాష్ట్రాలు తాత్కాలికంగా నిలిపివేసినట్టు ఎస్ఐ పి.నాని తెలిపారు. జలాశయం నుంచి విడుదల చేస్తున్న వరదనీరు వంతెన కింది భాగానికి తాకుతూ ప్రవహిస్తున్నది. దీంతో వంతెనకు రెండువైపులా అడ్డంగా కర్రలను కట్టారు. వరదనీటి ఉధృతి తగ్గేవరకు అటుగా ఎవరూ వెళ్లకూడదని ఎస్ సూచించారు.

అభివృద్ధి కోసం కూటమిని గెలిపించాలి : జెడ్పీటీసీ భవానీ

బుచ్చియ్యపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : స్థానిక ఎన్నికలలో అధికార కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మండల కూటమి జడ్పిటిసి అభ్యర్థి పోతల భవాని,జనసేన నేత వారి భర్త తుమ్మపాల రమేష్ తెలిపారు.సోమవారం బుచ్చయ్యపేటలో విలేకరులతో మాట్లాడారు. గత రెండున్నర ఏళ్లుగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలి అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి త్వరలోనే ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుంది అన్నారు.రూ.4వేలు పెన్షన్ అందిస్తున్నామన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైన్లు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తామన్నారు.ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టాలని జడ్పిటిసి అభ్యర్థిని భవానీ విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం



ఎస్.కోట రూరల్ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయపరమైన సమస్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.బబిత అన్నారు. ఎస్.కోట మండలం మూలబొడ్డవర గ్రామంలో న్యాయ సహాయ కేంద్రాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే సేవలు, నల్సా పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కేంద్రానికి ఒక ప్యానెల్ న్యాయవాదిని, పారా లీగల్ వలంటీర్‌ను నియమించామని చెప్పారు. వీరు ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పిస్తూ... అవసరమైన వారికి న్యాయ సహాయం అందించడంలో సహకరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఎ.కృష్ణప్రసాద్, జూనియర్ సివిల్ న్యాయాధికారి కనకలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యాజీ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్యే నాగమాధవి పర్యటన



భోగాపురం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : మురసు తుఫాన్ కారణంగా మండలంలోని పలు గ్రామాలు జలమయం అయ్యాయి. దీంతో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి సోమవారం ఆయా గ్రామాల్లో పర్యటించారు. రెడ్డికంచేరు గ్రామంలో నిల్వ ఉన్న వరద నీటిని పరిశీలించారు. అక్కడి నుంచి నీరు బయటకుపోయేలా తగు చర్యలు తీసుకోవాల ని అధికారులకు సూచించారు. ఆమె వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ప్రజలు ఎన్నికల్లో స్వేచ్ఛగా పాల్గొనాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.నిషాంతి



పాడేరు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా పాల్గొని ఓట్లు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు జిల్లా కేంద్రంలో సోమవారం పోలీసులు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను పోలీసులు చేపడుతున్నారని, ఈ క్రమంలో ప్రజలు నిర్భయంగా ఎన్నికల్లో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా అత్యంత స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేశామని, ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఈక్రమంలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజలు, అందరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, సమాజంలో శాంతిభద్రతలకు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగానికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలను ఎస్పీ అమిత్‌బర్దార్ వెల్లడించారు. పోలీసుల చేతుల్లో ఉండే పలు రకాల తుపాకీల పనితీరును కలెక్టర్ నిషాంతికి ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వై.శృతి, మండల రిటర్నింగ్ అధికారి భానుమూర్తిరాజు, డీఎస్పీ వి.రాజసింహారెడ్డి, సీఐ వెంకటరావు, ఎస్ఐలు, సీఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైవాడలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి ఆత్మహత్యాయత్నం



అనకాపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : జిల్లాలోని దేవరాపల్లి మండలం రైవాడలో వ్యక్తిగత కలహాల కారణంగా ఒకే కుటుంబానికి చెందిన తల్లీకోడుకులతోపాటు కోడలు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని 108 వాహనంలో కె.కోటపాడు ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. రైవాడకు చెందిన చల్లా ఈశ్వరరావుకు గంధవరం గ్రామానికి చెందిన నాగమణికి పదిహేనేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరంతా రైవాడలో తల్లి వరహాలమ్మతో కలిసి ఉంటున్నారు. అయితే వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చోడవరం, దేవరాపల్లి పోలీస్ స్టేషన్లలో భర్త, అత్తపై నాగమణి ఫిర్యాదు చేసింది. అయితే ఆదివారం రాత్రి కూడా వీరి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. దీంతో పిల్లలను బయటకు పంపి.. ఈశ్వరరావు ఇంటి తలుపులు వేసుకున్నాడు. అనంతరం ఇంటి నుంచి బిగ్గరగా అరుపులు వస్తుండడంతో.. స్థానికులు వెంటనే స్పందించారు. ఇంటి తలుపులు పగలగొట్టి మంటల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసి.. ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులతో మాట్లాడిన తర్వాత విషయాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు

అప్రమత్తంగా లేకుంటే భారీ మూల్యం చెల్లించాల్సిందే

బొబ్బిలి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : వాతావరణంలో రోజురోజుకు చోటుచేసుకుంటున్న ప్రతికూల పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా లేకుంటే మానవాళి భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని ఏపీఐఐసీ పర్యావరణ విభాగం చీఫ్ ఇంజనీర్ బడగల హరిధరరావు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం స్థానిక గ్రోత్ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణ కోసం సుస్థిర జీవనశైలి (మిషన్ లైఫ్) పేరుతో వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పరిశ్రమల నిర్వాహకులతో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత కార్బన్ రీసోర్సెస్ కంపెనీ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిధరరావు మాట్లాడుతూ ప్రపంచాన్ని ఎల్‌నినో అతలాకుతం చేస్తోందన్నారు. దాని ప్రభావం పడకుండా ఏ ఒక్కరూ తప్పించుకోలేరన్నారు. నీటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఎనర్జీని ఎలా పొదుపుచేయాలి, భూగర్భజలాలను ఎలా పెంపొందించు కోవాలన్న దానిపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పెద్దఎత్తున కార్యక్ర మాలు జరగుతున్నాయన్నారు. పరిశ్రమల ప్రాంగణాల్లో 33 శాతం పచ్చదనానికి కేటాయించాలన్న నిబంధనను చాలా మంది తుంగలో తొక్కుతున్నారన్నారు. ఆ ఖాళీ స్థలాలను చాలా మంది ఓపెన్ గోదాములుగా వినియోగించుకోవడం సరికాదన్నారు, వీటన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. భూగర్భ జలాలను పెంచుకోవడానికి పెద్దఎత్తున ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రాదేశిక ఎన్నికలకు సర్వం సిద్ధం

పెదబయలులో సోమవారం స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలిస్తున్న పరిశీలకుడు కూర్మనాథ్

పాడేరు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : జిల్లాలో ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 5న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండలాల్లో, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జిల్లాలోని 11 జడ్పీటీసీ, 172 ఎంపీటీసీ స్థానాలకు 617 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల పరిశీలకుడు రోణంకి కూర్మనాథ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.నిషాంతి, ఎస్పీ అమిత్‌బర్దార్ పర్యవేక్షణలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. మండలాల్లోని ప్రాదేశిక ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాలను జోనల్, రూట్ అధికారుల ద్వారా సూక్ష్మంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో ఒక్కో మండలంలో కనీసం నలుగురు జోనల్ అధికారులు, వారి కింద 6 లేదా ఏడుగురు రూట్ అధికారులుంటారు. జోనల్, రూట్ అధికారులు నిత్యం తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లోని స్థితిగతులను మండల స్థాయిలో ఉన్న రిటర్నింగ్ అధికారికి సమాచారం అందిస్తారు. ఆయన జిల్లా అధికారులకు తెలియజేస్తారు. దీంతో పోలింగ్ కేంద్రం స్థాయిలో ఎటువంటి విషయమైన రూట్, జోనల్ అధికారులు పరిష్కరిస్తారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికలను నిర్వహించేందుకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, నలుగురు ఆధర్ ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. ఈ ఆరుగురు సిబ్బంది పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.



జిల్లాలో 11 జడ్పీటీసీ, 172 ఎంపీటీసీ స్థానాలు

జిల్లాలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు, హుకుంపేట, డుంబ్రిగుడ, అరకులోయ, అనంతగిరి, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలున్నాయి. మొత్తం 11 మండలాలు కాగా మండలానికి ఒకటి చొప్పున మొత్తం 11 జడ్పీటీసీ స్థానాలు, వాటి పరిధిలో మొత్తం 172 ఎంపీటీసీ స్థానాలుండగా, ఆయా స్థానాల్లో 617 పోలింగ్ కేంద్రాలున్నాయి. మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలను పరిశీలిస్తే అనంతగిరి మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు, అరకులోయలో 16, చింతవల్లిలో 20, డుంబ్రిగుడలో 14, జి.మాడుగులలో 15, జీకేవీధిలో 18, హుకుంపేటలో 15, కొయ్యూరులో 14, ముంచంగిపుట్టులో 14, పాడేరులో 17, పెదబయలు మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలున్నాయి. అయితే జిల్లాలో మొత్తం 11 జడ్పీటీసీ స్థానాలకు 70 మంది, 172 ఎంపీటీసీ స్థానాలకు 648 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

జిల్లాలో 4,98,467 మంది ఓటర్లు

జిల్లాలోని పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాల పరిధిలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు, హుకుంపేట, డుంబ్రిగుడ, అరకులోయ, అనంతగిరి, పెదబయలు, ముంచంగిపుట్టు.. మొత్తం 11 మండలాల్లో 244 గ్రామ పంచాయతీలు, 2,446 వార్డులు, 617 పోలింగ్ కేంద్రాలున్నాయి. అలాగే మొత్తం 4,98,467 మంది ఓటర్లుకాగా, వారిలో పురుషులు 2,41,447 మంది, మహిళలు 2,56,997 మంది, ఇతరులు 23 మంది ఉన్నారు. జిల్లాలో చింతపల్లి మండలంలో అత్యధికంగా 65,374 మంది ఓటర్లుండగా, అనంతగిరిలో అత్యల్పంగా 38,286 మంది ఓటర్లున్నారు. అరకులోయలో 42,725 మంది, డుంబ్రిగుడలో 38,743, జి.మాడుగులలో 44,674, జీకేవీధిలో 52,412, హుకుంపేటలో 45,787, కొయ్యూరులో 43,711, ముంచంగిపుట్టులో 38,895, పాడేరులో 44,536, పెదబయలు మండలంలో 43,324 మంది ఓటర్లున్నారు.

మారుమూల 44 పోలింగ్ కేంద్రాల్లో 3 వరకే పోలింగ్

జిల్లాలోని అత్యంత మారుమూల ప్రాంతాల్లోని 44 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకే పోలింగ్ జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.నిషాంతి ప్రకటించారు. జిల్లాలోని అరకులోయ మండలంలో 3, అనంతగిరిలో 4, ముంచంగిపుట్టులో 7, పెదబయలులో 6, హుకుంపేటలో 2, జి.మాడుగులలో 4, చింతపల్లిలో 2, జీకేవీధిలో 7, కొయ్యూరులో 8, పాడేరులో 1 పోలింగ్ కేంద్రం అత్యంత మారుమూల ప్రాంతాల్లో ఉన్నాయని మండల స్థాయి అధికారులు నివేదిక సమర్పించారు. దీంతో ఆయా 44 పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటల వరకే పోలింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలెక్టర్ కోరారు. ఈ మేరకు ఎన్నికల సంఘం అనుమతించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో సాయంత్రం 3 వరకే పోలింగ్ జరుగుతుందని ఓటర్లు గుర్తించాలని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. మొత్తం 11 మండలాల్లో 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయి. వాటి పట్ల మరింత అప్రమత్తంగా ఉండడంతో పాటు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో అనంతగిరిలో 2, అరకులోయలో 4, చింతపల్లిలో 7, డుంబ్రిగుడలో 9, జీకేవీధిలో 10, జి.మాడుగులలో 7, హుకుంపేటలో 8, కొయ్యూరులో 8, ముంచంగిపుట్టులో 8, పాడేరులో 4, పెదబయలులో 8 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయి. ఎన్నికల నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటలతో అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముగించాల్సి ఉంది. దీంతో అభ్యర్థులంతా సమయం మించి పోతుందనే టెన్షన్‌లో ఉన్నారు. అయితే ఎన్నికల నిబంధనల మేరకు బహిరంగ ప్రచారం ముగిసినప్పటికీ, గుట్టుగా చేయాల్సిన పనులు జరుగుతాయనే ధీమాతో మరికొందరున్నారు. ప్రచారం ముగిసిన తరువాత మరుసటి రోజు నాటికి తమ పార్టీల తరపున ఏజెంట్లను సమకూర్చుకోవడం అభ్యర్థులకు పెద్ద తలనొప్పిగా ఉంటుంది. దీంతో ఓటర్ల ప్రచారం ముగిసిన తరువాత ఏజెంట్లు, పోలింగ్ నాడు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించే పనిలో రాజకీయ పార్టీలు నిమగ్నమవుతాయి.

ఏడు కిలోమీటర్లు డోలీమోత

అనారోగ్యంతో ఉన్న గిరిజనుడిని ఆస్పత్రికి తరలింపు



అనంతగిరి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : మండలంలోని పెదకోట పంచాయతీ చింతలపాలెం గ్రామానికి రహదారి సౌకర్యం లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామానికి చెందిన పెండెల రామన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం ఉదయం అతని పరిస్థితి విషమంగా ఉండడంతో పినకోట పీహెచ్‌సీకి తరలించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. అయితే ఈ గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో డోలీ కట్టి చింతలపాలెం నుంచి కొండిబకోట మీదుగా రేగులపాలెం వరకు ఏడు కిలోమీటర్లు రామన్నను మోసుకు వెళ్లారు. కొండిబకోట వద్ద ఉధృతంగా పారుతున్న గెడ్డను దాటి రేగులపాలెం వరకు తీసుకువెళ్లారు. అక్కడ నుంచి అంబులెన్స్‌లో పినకోట పీహెచ్‌సీకి తరలించారు. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం




బుచ్చయ్యపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): జడ్పిటిసిగా తమకు అవకాశం కల్పిస్తే అర్హత కలిగిన పేద కుటుంబాలకు ప్రభుత్వ భూపట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని మండల వైసీపీ అధ్యక్షుడు జోగా కొండబాబు,వారి సతీమణి జడ్పిటిసి అభ్యర్థి వరలక్ష్మి తెలిపారు. సోమవారం లోపూడి ఎంపీటీసీ సిగ్మెంట్లో ఎన్నికల ప్రచారం చేశారు.వడ్డాది, విజయరామరాజుపేట బ్రిడ్జిలు,బిఎన్ రోడ్డు నిర్మాణం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు.తమకు అవకాశం కల్పిస్తే బ్రిడ్జిలు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యం వలన నిత్యవసర సరుకులు ధరలు చుక్కలను అంటుతున్నాయన్నారు.జగన్ ప్రభుత్వంలో రూ.1200లు ఉండే బియ్యం బస్తా ఇపుడు ఏకంగా రూ.2400లు అమ్ముతుందన్నారు. సామాన్యుడు బ్రతకలేని పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు.తమను జడ్పిటిసిగా, ఎంపీటీసీలుగా గెలిపిస్తే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఎంపీటీసీ అభ్యర్థి మేరుగు పైడమ్మ, వైసిపి నేతలు మొల్లి శ్రీను, బైన మణికంఠ, యెన్ములవాసు, తదితరులు పాల్గొన్నారు.

పెడ్పిటిసి అభ్యర్థి పొన్నగంటి ప్రచారంకు మంచి స్పందన



కసింకోట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): మండలంలో ఏఎస్ పేట చింతలపాలెం జట్టపురెడ్డితుని గ్రామంలో కూటమి ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా కశింకోట మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థిని పొనగంటి నాగమణి అప్పారావు , పర్యటించారు ఆయనతో పాటు జట్టపురెడ్డితుని పూజ కూటమి అభ్యర్థిని మజ్జి లక్ష్మీ నిరంజన్ కుమార్ లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుచు బిజెపి నాయకులు పొనగంటి అప్పారావు జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉ పాధ్యక్షులు కాయలు మురళీధర్ పాల్గొని ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఓటర్ నుండి మంచి స్పందన లభించింది .ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు కర్రి సత్యనారాయణ . కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ మజ్జి నిరంజన్ కుమార్ మాజీ సర్పంచ్ మజ్జి సూర్యప్రకాష్ మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్ మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకు నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ ఆనాల తాథీలు నాయుడు గ్రామపార్టీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్ బూత్ ఇంచార్జ్ కొటారు సంతోష్ మజ్జి రమణ ఎర్ర జ్యోతి కుమార్ సింహాద్రి దేవి అప్పారావు మందపల్లి చిరంజీవి మందపల్లి శివ మరియు కూటమి నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా : గేదెల



బుచ్చియ్యపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): స్థానిక ఎన్నికలలో తనకు అవకాశం కల్పిస్తే తన స్వగ్రామం కోమాళ్ల పూడి మాదిరిగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని కూటమి ఎంపిపి అభ్యర్థి గేదెల సత్యనారాయణ తెలిపారు. కోమాళ్ళపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు.విశాఖ డైరీతో పాటు, అధికారంలో ఉన్నందువలన ప్రభుత్వం నుండి కూడా అభివృద్ధి చేయడానికి తనకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి అన్నారు.స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులతోనే అభివృద్ధి సాధ్యం అవుతుం దన్నారు .ఇకనుండి బుచ్చయ్యపేట మండలంలోని 35 గ్రామ పంచాయితీలను తనకు స్వంత గ్రామాలుగా భావించి అభివృద్ధి చేస్తాను అన్నారు.అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించడమే తన ప్రధాన లక్ష్యం అన్నారు.ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు,ఎంపీ సీఎం రమేష్,జనసేన ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు,టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు,బిజెపి నేత ఈర్లె శ్రీరామమూర్తిల సహకారంతో బుచ్చియ్యపేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా మన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా మండలానికి సాగునీరు అందిస్తామన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆర్ భీమవరం ఎంఎన్ఎంఈ పార్కులో వరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామన్నారు.

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందించేందుకు కృషి చేస్తాం అన్నారు.గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామన్నారు. దేవాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. మండల పరిషత్తు,జిల్లా పరిషత్ ఎన్నికలలో ఓటర్లు కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో తమ అభ్యర్థుల ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది అన్నారు.

ఏపీలో దాడులు, దౌర్జాన్యాలతో జంగిల్ రాజ్ పాలన : మాజీ మంత్రి విడుదల రజిని



అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): ఏపీలో దాడులు,దౌర్జన్యాలు, అక్రమాలతో జంగిల్ రాజ్ పాలన కొనసాగుతోందని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడుదల రజిని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి వైసీపీ నాయకులపై కూటమి ప్రభుత్వం దాడులు మొదలయ్యాయని వెల్లడించారు. నారా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజాస్వామ్యం విధ్వంసమైందని, ఏపీని బిహార్‌లా మార్చారని దుయ్యబట్టారు. పోలీసుల అండదండలతో టీడీపీ మూకలు దాడులు చేస్తున్నారని, నామినేషన్ కేంద్రాల్లో అధికారుల సాక్షిగా బి ఫారాలు చించేశారని విమర్శించారు. అధికారులు,పోలీసులు ఓటర్ల హక్కులను కాలారాశారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు దాడులను ఎదుర్కొంటూనే ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు.

కౌంటింగ్ కు అంత సిద్ధం.. ఏయూ హాల్లో కౌంటింగ్


జీవీఎంసీ ఎన్నికల్లో 56.32 శాతం పోలింగ్ నమోదు



విశాఖపట్నం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): జీవీఎంసీ ఎన్నికల కౌంటింగ్ సిద్ధమైంది శుక్రవారం ఉదయం ఏడు హాల్లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది మధ్యాహ్నం గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) రెండవ సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా నవంబర్ 1వ తేదీన నిర్వహించిన పోలింగ్ ప్రక్రియకు సంబంధించి తుది ట్యాబులేషన్ పూర్తయిన అనంతరం, జోనల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు సమర్పించిన నివేదికల ప్రకారం జీవీఎంసీ పరిధిలో మొత్తం 56.32 శాతం పోలింగ్ నమోదైనట్లు కమిషనర్ కేతన్ గార్గ్ వెల్లడించారు. జీవీఎంసీ పరిధిలోని 10 జోన్లలో మొత్తం 18,37,901 మంది ఓటర్లు ఉండగా, వారిలో 10,35,154 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జోన్‌ల వారీగా నమోదైన పోలింగ్ శాతం వివరాలు:భీమిలి జోన్ -- 66.27 శాతంమధురవాడ జోన్ -- 55.07 శాతంఈస్ట్ జోన్ -- 54.21 శాతంసౌత్ జోన్ -- 52.61 శాతం నార్త్ జోన్ -- 49.71 శాతం వెస్ట్ జోన్ -- 58.97 శాతం గాజువాక జోన్ -- 60.90 శాతం అగనంపూడి జోన్ -- 62.08 శాతం అనకాపల్లి జోన్ -- 65.60 శాతం పెందుర్తి జోన్ -- 55.12 శాతం జోన్‌ల వారీగా పరిశీలిస్తే భీమిలి జోన్‌లో అత్యధికంగా 66.27 శాతం పోలింగ్ నమోదుకాగా, అనకాపల్లి జోన్‌లో 65.60 శాతం, అగనంపూడి జోన్‌లో 62.08 శాతం, గాజువాక జోన్‌లో 60.90 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించిన ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బంది, ప్రజలకు జీవీఎంసీ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీలో తీవ్ర మనోవేదన అనుభవించా

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తాను తీవ్రమైన మనోవేదన అనుభవించానని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవతరించబోతున్నదని ఆయన ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 11న తన కొత్తపార్టీ పేరును వెల్లడిస్తానని స్పష్టంచేశారు. టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు ఓవీ రమణ తన పార్టీలో చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. కొత్త పార్టీలో ఓవీ రమణ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. తామిద్దరం గతంలో టీటీడీ బోర్డులో కలిసి పనిచేశామని, ఆ అనుభవంతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కాగా ఓవీ రమణ టీడీపీకి రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది. తాను విజయసాయి పార్టీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే రమణను విజయసాయి తన పార్టీలోకి స్వాగతించారు. ఇక నవంబర్ 11న 11 గంటల 11 నిమిషాలకు పార్టీని ప్రకటించడంపై వస్తున్న ట్రోల్స్‌పైనా విజయసాయి స్పందించారు. పండితులు సూచించిన ముహూర్త బలం ప్రకారమే ఆ సమయాన్ని ఎంచుకున్నామని చెప్పారు. ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేదని, ఎవరో భుజాలు తడుముకుంటే తాను ఏమీ చేయలేనని చెప్పారు. తాను మెంటార్‌గా ఉంటూ అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పనిచేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదుగుతామని ధీమా వ్యక్తంచేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత అన్ని జిల్లాల నుంచి చేరికలు ఉంటాయన్నారు.

జీవీఎంసీ పోలింగ్ లెక్కల్లో భారీ తేడా ఎలా వచ్చింది ?



విశాఖపట్నం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ రెండో సాధారణ ఎన్నికల పోలింగ్ గణాంకాల్లో వెలుగు చూసిన వ్యత్యాసంపై సోమవారం ఉదయం వీ.జే.ఎఫ్ ప్రెస్ క్లబ్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ ప్రభు త్వాన్ని, ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. ఒకే ఎన్నికకు సంబంధించి అధికారులు తొలుత ప్రకటించిన పోలింగ్ శాతానికి, తుది నివేదికలో వెల్లడించిన పోలింగ్ శాతానికి ఇంత తేడా రావడానికి కారణ మేంటని ఆయన నిలదీశారు. ఈ గణాంకాలపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ఎన్నికల అధికారులపై ఉందని పేర్కొన్నారు. నవంబర్ 1న జీవీఎంసీ పరిధిలోని 120 వార్డులకు పోలింగ్ నిర్వహిం చిన అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం 18,37,901 మంది ఓటర్లకు గాను 9, 45,915 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో పోలింగ్ శాతం 51.47గా నమోదైనట్లు ప్రకటించారు. అయితే నవంబర్ 2న తుది గణాంకాల ప్రక్రియ పూర్తయిన అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వెల్లడించిన వివరాల్లో మొత్తం 10,35,154 మంది ఓటు వేసినట్లు, పోలింగ్ శాతం 56.32గా నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ రెండు అధికారిక ప్రకటనలను పోల్చి చూస్తే ఏకంగా 89,239 ఓట్ల వ్యత్యాసం కనిపిస్తోందని తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ ప్రశ్నించారు?. పోలింగ్ శాతంలోనూ 4.85 శాతం పాయింట్ల తేడా ఉండటంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

ఒకే ఎన్నికకు రెండు లెక్కలెందుకు?

పోలింగ్ పూర్తయిన వెంటనే వెల్లడించిన గణాంకాలు ఒకలా, తుది లెక్కల పేరుతో ప్రకటించిన వివరాలు మరోలా ఉండటానికి కారణమేంటని తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ ప్రశ్నించారు. తొలుత ప్రకటించిన 51.47 శాతం పోలింగ్ లెక్కల్లో తప్పులున్నాయా? ఉంటే ఆ వివరాలను ప్రజలకు ఎందుకు వెల్లడించలేదు? తుది గణాంకాల్లో అదనంగా 89,239 ఓట్లు ఎలా చేరాయి? ఈ మార్పునకు ఆధారమైన నివేదికలు ఏమిటి? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జోన్ల వారీగా పోలింగ్ వివరాలు, ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల సంఖ్య, రిటర్నింగ్ అధికారులు సమర్పించిన నివేదికలు, తుది గణాంకాల వివరాలను బహిరంగంగా వెల్లడించాలని కోరారు. గణాంకాల్లో ఇంతటి వ్యత్యాసం ఉన్నప్పుడు సందేహాలు వ్యక్తం కావడం సహజమని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు.

పారదర్శకతపై సమాధానం చెప్పాలి

నవంబర్ 3న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో, అంతకుముందే పోలింగ్ గణాంకాల్లో వచ్చిన వ్యత్యాసంపై పూర్తి స్పష్టత ఇవ్వాలని బి.వి. రామ్ కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలగాలంటే ప్రతి దశలో పారదర్శకత ఉండాలని, అధికారికంగా ప్రకటించిన రెండు వేర్వేరు గణాంకాల వెనుక ఉన్న వాస్తవాలను ప్రభుత్వం, ఎన్నికల యంత్రాంగం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ వేదికపై డైట్ విద్యార్థుల ప్రతిభ



అనకాపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): యిూ ఎక్స్ట్రీమ్ 20.0 ప్రోగ్రామింగ్ పోటీలో ఆల్ ఇండియా 2వ ర్యాంక్ -- గ్లోబల్ స్థాయిలో 95వ ర్యాంక్ అంతర్జాతీయ స్థాయి పోటీలో దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి విశేష గుర్తింపు సాధించారు.ఈ పోటీలో డైట్ విద్యార్థుల బృందం ఆల్ ఇండియా స్థాయిలో 2వ ర్యాంక్, ప్రపంచ స్థాయిలో 95వ ర్యాంక్ సాధించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఈ పోటీలో డైట్ నుంచి మొత్తం 53 టీమ్‌లకు చెందిన 155 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీ నిర్వహణలో భాగంగా 6 మంది ప్రోక్టర్లు (ప్రతిశీక్షితీం) పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. విద్యార్థుల సమిష్టి కృషి, సాంకేతిక నైపుణ్యం, తార్కిక ఆలోచనా సామర్థ్యం ఈ విజయానికి దోహదపడ్డాయి. IEEE Xtreme అనేది ప్రపంచవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం నిర్వహించే 24 గంటల అంతర్జాతీయ ప్రోగ్రామింగ్ పోటీ. ఇందులో విద్యార్థులు నిర్దేశిత సమయంలో క్లిష్టమైన ప్రోగ్రామింగ్ సమస్యలను పరిష్కరిస్తూ తమ కోడింగ్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, సమయపాలన మరియు బృంద సమన్వయాన్ని ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా డైట్ చైర్మన్ శ్రీ దాడి రత్నాకర్ గారు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ, ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన అధ్యాపకులు, ప్రోక్టర్లను కూడా అభినందించారు. ఆల్ ఇండియా 2వ ర్యాంక్, గ్లోబల్ 95వ ర్యాంక్ సాధించడం ద్వారా డైట్ విద్యార్థులు తమ ప్రతిభను అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ సాంకేతిక పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని సంస్థ యాజమాన్యం ఆకాంక్షించింది.

విజయవాడలో బ్రాహ్మణి సందడి!



విజయవాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): సంప్రదాయ కళలు, చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందించడంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కళాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే లక్ష్యంతో విజయవాడలో 'వసంతం-2026' ప్రదర్శన ప్రారంభమైంది. క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సీసీఏపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హస్తకళలు, చేనేత వస్త్రాల ప్రదర్శన, విక్రయ కార్యక్రమాన్ని నారా బ్రాహ్మణి సోమవారం ప్రారంభించారు. విజయవాడలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో వివిధ ప్రాంతాలకు చెందిన నైపుణ్యం కలిగిన హస్తకళాకారులు, చేనేత కార్మికులు రూపొందించిన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. అనంతరం ఆమె వివిధ స్టాళ్లను సందర్శించి అక్కడి హస్తకళా వస్తువులు, చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న మాస్టర్ ఆర్టిజన్లు, చేనేత కార్మికుల అద్భుతమైన ప్రతిభను, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ఒకే వేదికపై ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి హస్తకళ వెనుక కళాకారుల నైపుణ్యం, శ్రమ, తరతరాలుగా వస్తున్న సంప్రదాయం దాగి ఉంటుందని అన్నారు. మన సంప్రదాయ కళారూపాలను భావితరాలకు అందించాలంటే స్థానిక హస్తకళాకారులు, చేనేత కార్మికులను ప్రోత్సహించడం ఎంతో కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. చేనేత, హస్తకళా ఉత్పత్తులకు ప్రజల్లో ఆదరణ పెరిగినప్పుడే ఈ రంగాలపై ఆధారపడిన కళాకారులకు ఆర్థికంగా భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు ఈ ప్రదర్శనను సందర్శించి, స్థానిక కళాకారులు, నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 'వసంతం-2026' ప్రదర్శన నవంబర్ 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు కొనసాగనుంది. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. చేనేత వస్త్రాలు, విభిన్న హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రజలకు ఇది మంచి అవకాశంగా నిలవనుంది.

గెలుపు పై ఎవరి ధీమా వారిది

అనకాపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): ప్రచారం ముగిసింది....పంపిణీ జరిగింది...ఓటింగు పూర్తయింది...ఇక కౌంటింగ్ మిగిలింది.. మంగళవారం ఉదయం నుండి విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ హాల్లో కౌంటింగ్ జరగనుంది. జీవీఎంసీ 120 కార్పొరేటర్ వార్డులలో ఓటింగ్ ప్రశాంతంగా నిర్వహించారు.. తుది ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం నుండి వెలువడవచ్చు అని అంచనా వేస్తున్నారు. పోలింగ్ 65% కు పరిమితమైంది పోలింగ్ తక్కువగా జరగటం అభ్యర్థుల్లో గుబులు నింపింది.అందులోనూ మహిళలు ఓటింగ్ సుమారుగా 4000 అదనంగా ఉండటం అధికార పార్టీకి చెమటలు పట్టిస్తుంది..సంక్షేమ కార్యక్రమాలు ఇస్తానన్నవి ఇవ్వకపోవడం..అధిక ధర లు పై మహిళలు అసంతృప్తిగా ఖంఅఅస్త్ర.. అధికార కూటమికి గు బులు పుట్టిస్తుంది ప్రతి వార్డు నుండి 400 ఓట్లు మహిళలు అదనంగా వేశారు.. 2001 జీవీఎంసీ ఎన్నికల్లో అనకాపల్లిలో 5 వార్డుల్లో 81...84 వార్డులు కేవలం 400 ఓట్లతో ఫలితాలు తారుమారయ్యాయి.. సురేంద్ర..పలకరవి ఓటమి చెందారు ఇప్పుడు కూడా పొటాపోటిగా ఎన్నిక జరిగింది మహిళలు ఓట్లు ఫలితాలు మార్చవచ్చని భావిస్తున్నారు తక్కువ ఓటింగ్ అధికార పార్టీపై ప్రజలు అసంతృప్తితో ఉన్నట్లు స్పష్టమవుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 90% కు వరకు పోలింగ్ జరిగింది.ఇప్పుడు ఆది కాస్త 65 శాతానికి పరిమితం అవ్వటం ఎటు దారితీస్తుందోనని విశ్లేషకుల ఊహలకు అందటం లేదు అయితే ఎవరి దీ మాలో వారు ఉన్నారు పోలింగ్ శాతం తమకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున బెట్టింగులు సాగుతున్నయ్. ఆరు వార్డులు కూటమి కైవసం చేసుకుంటుందని కూటమి పార్టీ లుకు చెందిన నేతలు పేర్కొంటున్నారు ఖచ్చితంగా మూడు సీట్లు గెలుస్తామని వైసిపి నాయకులు భావిస్తున్నారు. ఆరు వార్డుల్లో మూడు వార్డుల్లో ఉత్కంఠ పోటీ సాగిందని ఫలితంఎటు ఉంటుందో చెప్పడం కష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు వేచి చూడాలి

ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, ఎస్ఐ, పురుషోత్తం ఆలీ సమక్షంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరితో సమావేశం




పాయకరావుపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): పాయకరావుపేట ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ మరియు పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ, పురుషోత్తం ఆలీ సమక్షంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్ అభ్యర్థులందరితోసమావేశం ఈ నిర్వహించడం సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన ముందస్తు జాగ్రత్తలు, బైండోవర్ చర్యలు, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, ర్యాలీలు, ఊరేగింపులు మరియు శాంతిభద్రతల వరిరక్షణకు సంబంధించిన అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఎన్నికల నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, తమ అనుచరులు ఎటువంటి గొడవలు, ఘర్షణలు లేదా చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడకుండా చూసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ అంతటా శాంతి యుత వాతావరణాన్ని కాపాడాలని అభ్యర్థులకు స్పష్టంగా సూచించడం జరిగింది..

ప్రభుత్వ వ్యతిరేక విధానాలే మమ్మల్ని గెలిపిస్తాయి



రావులపాలెం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని వైఎస్సార్సీపీ నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ అన్నారు. ఆత్రేయపురం మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజుతో కలిసి జడ్పీటీసీ అభ్యర్థి కప్పల శ్రీధర్, ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాటి శివకుమార్ మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రైతులకు, మహిళలకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరు చంద్రబాబు అని, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో పాటు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ప్రజలకు ఉన్న అభిమానం, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆశీస్సులు, పార్టీ శ్రేణుల కృషితో ఆత్రేయపురం మండలంలో కపుల్స్ శ్రీధర్ తో పాటు ఎంపీటీసీ సభ్యులు భారీగా వైఎస్సార్సీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ర్యాలీ, ఆత్రేయపురం, మెర్లపాలెం, బుల్లిరేవు తదితర గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరఫున నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

అనపర్తి పాత ఊరు శివాలయంలో శివమాల ధారణ కార్యక్రమాలు



అనపర్తి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): అనపర్తి పాత ఊరు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా ఈ నెల నవంబర్ 10.11.2026 మంగళవారం శివుని మాలధారణ పూజ కార్యక్రమం లు జరుగుచున్నవని, ఎవరైనా 5,9,11,21,41రోజుల మాలధారణ చేయా లి అనుకునే వారు భీమేష్, గణేష్, ప్రసాదరెడ్డి, నాగమణి టీచర్ లను సంప్రదించమని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.మాల వేసుకునే భక్తులకు ఉ దయం, సాయంత్రం వడి, మధ్యాహ్నం బిక్ష ఉచితంగా పెట్టబడునని, పూజకి ఉపయోగించే పూజా సామాగ్రి గురుస్వాములు అందరికి ఉచితంగా ఇస్తారని తెలియజేశారు. పూజలు ఏ టైం లో జరుగుతాయో అందరికి త్వరలో తెలిచేస్తామని, లేనియెడల ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం 7993774998 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆలయ కమిటీ తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి



అనపర్తి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన అనపర్తి మండలంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... అనపర్తి మండలం పీరారామచంద్రపురం గ్రామానికి చెందిన పాకలపాటి రాముడు తన భార్య బుల్లెమ్మాయి (45)ని హీరో హోండా షైన్ మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని ఈ నెల 27వ తేదీ రాత్రి 7.30 గంటల సమయంలో దుప్పలపూడి గ్రామంలో నివసిస్తున్న కుమార్తె ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలో సర్వేశ్వర పౌల్ట్రీ దాటిన తరువాత భారీ వర్షం కురుస్తుండటంతో వాహనం అదుపుతప్పి భార్యాభర్తలిద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న బుల్లెమ్మాయికి తల వెనుక భాగంలో తీవ్ర రక్తగాయంతో పాటు శరీరంపై రాపిడి గాయాలయ్యాయి. రాముడికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని తొలుత అనపర్తి ఏరియా ఆసుపత్రికి,అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం అక్టోబర్ 29న కాకినాడ జీజీహెచ్ కు తరలించారు. తిరిగి అనపర్తి ఆసుపత్రికి తీసుకువచ్చిన అనంతరం చికిత్స పొందుతూ అక్టోబర్ 31వ తేదీ సాయంత్రం ఆమె మృతి చెందింది.మృతురాలి కుమారుడు పాకలపాటి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనపర్తి అడిషనల్ ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన, విపత్తు నిర్వహణ దేశానికే ఆదర్శం



రావులపాలెం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభివృద్ధిని గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మేలిమలుపుగా మారనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు వ్యాఖ్యానించారు. జరిగిన రావుల పాలెం మండలం జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, భాజపా నాయకులు తమలంపూడి రామ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావులపాలెం మండలం లోని జడ్పిటిసి స్థానం, 24 ఎంపీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల్లో తెలుగు దేశం, జనసేన,భాజపా అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు చేయూత నందించా లన్నారు. గత రెండున్నర ఏళ్లలో రావులపాలెం మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయన్నారు. గ్రామీణ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇక విపత్తుల నిర్వహణ అంశంలో దేశంలోనే ఉత్తమ నాయకుడిగా చంద్రబాబు నిలుస్తారని కొనియాడారు. గతంలో విశాఖను కుదిపేసిన హుదూద్ తుపాను మొదలుకుని, మొన్నటి విజయవాడ వరదల వరకు ఆయన ప్రదర్శించిన విపత్తు నిర్వహణ తీరు దేశానికే ఆదర్శం అన్నారు. తాజాగా రాష్ట్రాన్ని వణికించిన అర్నబ్ తుపాను వేళ కూడా చంద్రబాబు యావత్ అధికార యంత్రాంగాన్ని యుద్ధప్రాతిపదికన నడిపించి తుపాను తీరం తాకకముందే వేలాది మందికి సహాయక పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, లోతట్టు, తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం ద్వారా అతి తక్కువ ప్రాణ, ఆస్తి నష్టాలతో విపత్తును ఎదుర్కొన్నారన్నారు. తుపాను విరుచుకుపడిన రాత్రంతా నిద్రలేకుండా కలెక్టర్లు అధికారులతో సమన్వయం చేసుకుంటూ తుఫాను వల్ల ఎక్కువగా ప్రాణ నష్టం లేకుండా ప్రజల్ని కాపాడగలిగారన్నారు. వైసీపీ హయాంలో విపత్తులు సంభవించినప్పుడు కనీసం పట్టించుకునే నాధుడే ఉండేవాడు కాదన్నారు. సెట్టింగులు వేసి బాధితులను పరామర్శించిన సందర్భాలు కూడా ఉన్నాయని ఆనాటి రోజులను గుర్తు చేశారు. సంక్షోభాలు ఎదురైనప్పుడే నాయకుడి ప్రతిభ బయటపడుతుందన్నారు. జగన్ పాలనలో అరాచకాలు, ఆర్థిక విధ్వంసాలతో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. అసలు జగన్ పాలనే రాష్ట్రానికి పెద్ద విపత్తుగా సంభవించిందన్నారు. ఆ విపత్తు నుంచి కోలుకోవడానికి రెండున్నర ఏళ్ల కాలం పట్టిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుగా పాలన సాగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ద్వారా రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడవాలన్నారు. రావులపాలెం జడ్పిటిసి అభ్యర్థి చిన్నం సత్య లక్ష్మితో పాటు 24 ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక మెజారిటీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రామవరంలో వైఎస్ఆర్సిపి జోరుగా ఎన్నికల ప్రచారం



జగ్గంపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార ర్యాలీ అత్యంత ఘనంగా మరియు ఉ త్సాహభరితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యు లు, జగ్గంపేట వైఎన్ఆర్సిపి ఇన్‌చార్జ్ తోట నరసింహం ముఖ్య అతిథిగా విచ్చేసి, విస్తృత ప్రచారా నికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో తోట నరసింహం నాయకత్వంలో భారీ బైక్, పాదయాత్ర ర్యాలీ కొనసాగింది. దారి పొడవునా పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తోట నరసింహం మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థ ధ్వజమెత్తారు. ప్రజలను మభ్యపెట్టి తప్పుడు వాగ్దానాలతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రెండేళ్ల కాలం వృథా చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, మహిళలకు 1500 ఇస్తామన్న హామీలు, పింఛన్ల తదితర అంశాలపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో కూటమి పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు.అందువల్ల రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థి రావుల గణేష్ రాజాను, అలాగే స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అఖండ విజయన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంపీటీసీ అభ్యర్థులు, స్థానిక సర్పంచ్‌లు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు మరియు కార్యకర్తలు ఉ త్సాహంగా పాల్గొన్నారు.

కుతుకులూరులో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ముమ్మరం



అనపర్తి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అనపర్తి నియోజకవర్గ పరిధిలోని కుతుకులూరు గ్రామంలో కూటమి అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారికంగా బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి వాసంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం సాగింది.జడ్పీటీసీ అభ్యర్థి వాసంశెట్టి నాగేశ్వరరావు గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు కాలనీలలో విస్తృతంగా పర్యటించి ఇంటింటికీ వెళ్లారు. ఓటర్లను నేరుగా కలుస్తూ రాబోయే ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా పలువురు స్థానిక మహిళలు అభ్యర్థులకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభ్యర్థులు స్థానికంగా ఉన్న కొన్ని రోడ్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రచారంలో స్థానిక ఎంపీటీసీ అభ్యర్థులు పులగం సుజాత తిరుమలరెడ్డి, తాపేశ్వరపు వెంకన్న, మరియు కుతుకులూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి పులగం బులిరెడ్డి కలిసి పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాభివృద్ధి, వార్డుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా తాము ఓటర్ల ముందుకు వెళ్తున్నట్లు అభ్యర్థులు పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నియోజకవర్గ, మండల స్థాయి కన్వీనర్లు, గ్రామ కమిటీల ప్రతినిధులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటర్లకు ప్రచార పత్రాలను పంపిణీ చేశారు.

పొలమూరులో వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచార జోరు



అనపర్తి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు.ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పొలమూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు సత్తి రామారెడ్డి,సత్తి సూరారెడ్డి,సత్తి వెంకటరెడ్డి, (బ్రదర్స్),గ్రామ శాఖ అధ్యక్షుడు మండ శ్రీచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనపర్తి మండల జడ్పీటీసీ అభ్యర్థి కొండేటి భీమేశ్వర స్వామి, పొలమూరు ఎంపీటీసీ-1 అభ్యర్థిని గుడాల ధనలక్ష్మి, ఎంపీటీసీ-2 అభ్యర్థి గుడాల మాచరావులకు మద్దతుగా నాయకులు ప్రచారం చేపట్టారు. అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ప్రతిపక్ష నాయకులు, వైఎస్సార్సీపీ నాయకుడు సత్తి రామారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు. గ్రామంలో వైఎస్సార్సీపీ నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కీలకమని, ప్రజలు ఆలోచించి తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికలకు ఈ స్థానిక ఎన్నికలు రాజకీయంగా దిశానిర్దేశం చేయనున్నాయని అభిప్రాయపడ్డారు. ఓటర్లు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని సత్తి రామారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా చినపొలమూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దంగేటి కృష్ణ (కరెంట్ కృష్ణ) వైఎస్సార్సీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి కృష్ణకు వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక ఎన్నికల వేళ టీడీపీ నాయకుడు వైఎస్సార్సీపీలో చేరడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సత్తి రామకృష్ణారెడ్డి, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

జగ్గంపేట నియోజకవర్గంలో వైసీపీకి వరుస షాక్‌లు

జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ సమక్షంలో టీడీపీలోకి భారీ చేరికలు



జగ్గంపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల వేళ కూటమి నాయకత్వంపై నమ్మకంతో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకివలసలు కొనసాగుతున్నాయి.జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామం నుంచి పదిలం కృష్ణ, పదిలం రాంబాబు ఆధ్వర్యంలో పెండెం ఏసుబాబు గ్రూప్‌కు చెందిన సుమారు 40 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.అదేవిధంగా భావారం గ్రామం నుంచి పదిలం అప్పారావు, పదిలం సత్యనారాయణ స్వామి, కంచి శ్రీను, తదితరులు కంచి కృష్ణార్జున్, పదిలం రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 20 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.వారందరికీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ – చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై నమ్మకంతో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీ నేతలు టీడీపీలోకి వస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో విశేష ఆదరణ ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్

రాజమహేంద్రవరం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలను ఉల్లంఘిస్తూ, దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలోని ఒక ప్రార్థనా మందిరంలో రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన ఘటనపై దేవరపల్లి మండల ఎంసిసి నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు ఎర్నగూడెం గ్రామానికి చెందిన పుట్టా కాశీ విశ్వనాథ్, మరికొందరిపై దేవరపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో నేరం రుజువైతే గరిష్ఠంగా ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో ప్రార్థనా మందిరాలను రాజకీయ ప్రచారాలకు ఉపయోగించడం, కులమతాల పేరుతో ఓట్లు అభ్యర్థించడం, మతపరమైన భావాలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.అదేవిధంగా, రాజకీయ ప్రచారాలకు ప్రార్థనా మందిరాల్లో అనుమతి ఇచ్చిన, ఆహ్వానించిన లేదా అటువంటి కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన సంబంధిత ప్రార్థనా మందిరాల నిర్వాహకులు, బాధ్యులైన వ్యక్తులు కూడా శిక్షకు అర్హులవుతారని హెచ్చరించారు. చర్చిలు, దేవాలయాలు, మసీదులు సహా ఏ మతపరమైన ప్రార్థనా స్థలాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించరాదని స్పష్టం చేశారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ప్రార్థనా మందిరాల్లో రాజకీయ సమావేశాలు, ప్రసంగాలు లేదా ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు, ఎన్నికల అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

జనసేన పార్టీలో చేరిన బండారు వరప్రసాద్



జగ్గంపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, వైసీపీ రాష్ట్ర దివ్యాంగుల యువ జన విభాగం అధ్యక్షులు బండారు వరప్రసాద్ జనసేన పార్టీలో చేరారు.జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంపై విశ్వాసంతో ఆయన జనసేన పార్టీలో చేరగా, పార్టీ నాయకుల సమక్షంలో తుమ్మలపల్లి రమేష్ జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు బండారు వరప్రసాద్‌కు అభినందనలు తెలియజేశారు.

గండేపల్లి మండలం లో స్థానిక ఎన్నికల్లో కూటమి

అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి తుమ్మలపల్లి రమేష్ ప్రచారం



గండేపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలంలోని నీలాద్రిరావుపేట, తాళ్లూరు, మల్లేపల్లి, ఉప్పలపాడు, సుబ్బయ్యమ్మపేట గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని, జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గని లక్ష్మీ శ్రీనివాస్‌తో పాటు ఆయా గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని, గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని నాయకులు ఓటర్లను కోరారు.

ఉధృతంగా కూటమి ఎన్నికల ప్రచారం

ఇంటింటి ప్రచారం నిర్వహించిన జడ్పీటీసీ అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మి



సీతానగరం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామంలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఉమ్మడి బలపరచిన మండల జడ్పీటీసీ అభ్యర్థి బత్తుల వెంకటలక్ష్మికి మద్దతుగా డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం ఉధృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొని, బత్తుల వెంకటలక్ష్మితో కలసి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్ళి కూటమి మేనిఫెస్టోను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ సీతానగరం మండల సర్వతోముఖాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గంలో రవాణా, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు.

పోలవరం ఎడమ కాలువ బ్రిడ్జి వద్ద మట్టి ఆర్చ్‌కు గండ్లు



నక్కపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : పోలవరం ఎడమ కాలువ బ్రిడ్జి నుండి చీడిక, చీడిక కొత్తూరు గ్రామాలకు వెళ్లే రహదారి మధ్య గల మట్టి ఆర్చ్ ఆర్బాబ్ తుఫాను కారణంగా తీవ్రంగా కోతకు గురైంది. దీంతో ఆ మార్గం లో రాకపోకలు సాగించేం దుకు ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుం దోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్య దర్శి ఎం. అప్పలరాజు స్పందిస్తూ... పోలవరం ఎడమ కాలువ నిర్మాణం చేపడుతున్న బి.ఎస్.ఆర్ కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించ కపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆరోపిం చారు. బ్రిడ్జికి, రోడ్డుకు మధ్య కాంక్రీటుతో పటిష్టంగా రోడ్డు వేయకుండా కేవలం మట్టితో ఆర్చ్ నిర్మించడం వల్లనే వర్షానికి, తుఫానుకు కోతకు గురైందని తెలిపారు. అంతేకాకుండా పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన ఇరిగేషన్ అధికారులు నిరంతరం సక్రమంగా పర్యవేక్షణ చేయకపోవడం కూడా మరో కారణమన్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం. సత్యనారాయణ, ఎం. రాజేష్, వి. నరసింగరావు, కె. కన్నారావు, పి. బాజ్జీ, ఎస్. దొరబాబు, సి. హెచ్. దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అధికారి కీర్తి చేకూరి



నిడదవోలు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పురపాలక సంఘం పరిధిలోని బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగ ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.దివ్యాంగులకు అవసరమైన సహాయక ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రంలో వారికి కల్పిస్తున్న సదుపాయాల గురించి సమీక్షించారు.అనంతరం పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియతో పాటు దానికి సంబంధించిన అనుబంధ కార్యకలాపాల నిర్వహణను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా నిర్వహించాల్సిన స్టాట్యూటరీ, నాన్-స్టాట్యూటరీ ఫారాల నిర్వహణ, వాటిలో నమోదు చేస్తున్న వివరాలపై పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి రికార్డును సక్రమంగా నిర్వహించాలని సూచించారు.పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, పర్యవేక్షణ వ్యవస్థ, ఇతర భద్రతా ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ అంతటా పారదర్శకత, భద్రత, నిబంధనల అమలు ఉండేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ తోట కృష్ణ వేణి తహసిల్దార్ బి నాయక్, ఇతర ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో సుస్థిర జీవనశైలి వారోత్సవాలు ప్రారంభం



రాజమహేంద్రవరం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.యు.వి. మనోహర్ హాజరయ్యారు. యోగా గురువుగా రిటైర్డ్ డీపీటీఓ వై.ఎస్.ఎన్. మూర్తి పాల్గొని యోగా అభ్యాసాలను నిర్వహించారు. యోగా కార్యక్రమం అనంతరం మిషన్ లైఫ్ థీమ్‌పై ఉద్యోగులందరితో ప్రతిజ్ఞ చేయించారు. సుస్థిర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రోడ్డు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా డిపో గ్యారేజీ ఆవరణలో మొక్కలు నాటారు. వారోత్సవాల్లో భాగంగా యోగా, వ్యాయామం, విద్యుత్ పొదుపు, నీటి సంరక్షణ, సుస్థిర ఆహారపు అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగ నిషేధం, ఈ-వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల పునర్వినియోగం తదితర అంశాలపై ఆర్టీసీ ఉద్యోగులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పర్యావరణ హితమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించనున్నారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్‌తో పాటు కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్‌వైజర్లు, గ్యారేజీ సిబ్బంది, ట్రాఫిక్, భద్రతా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 60 మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

విప్లవ అమరవీరుల సంస్మరణ సభలను నవంబర్ మాసమంతా జరుపుకుందాం : కర్నాకుల



జగ్గంపేట , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : దేశంలో సామ్రాజ్యవాద కార్పొరేట్ సంస్థల దోపిడీ, భూస్వామ్య వర్గాల దోపిడీ పెత్తనాల నుంచి విముక్తి చేయడానికి, గత 60 సంవత్సరాల్లో జరిగిన, నక్సల్బరి , శ్రీకాకుళం, గోదావరి లోయ తదితర పోరాటాల్లో అమరులైన కమ్యూనిస్టు విప్లవకారులు, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, పి రామనరసయ్య, రంగవల్లి, నంబాల కేశవరావు,కిషన్ జి తదితర అమరవీరులకునివాళు లర్పిస్తూ, నవంబర్ నెలశీతా సంస్మరణ సభలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు- కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపు ఇచ్చారు. ఈ మేరకు జగ్గంపేట మండలం రామవరం పంచాయతి, రంగవల్లి నగర్ లోని కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ, " దేశంలో పేదల పరిస్థితులు దుర్భరంగా మారుతున్నాయని, పేదరికం, నిరుద్యోగం మరింత పెరిగాయి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ఓట్లు తొలగించడం, ఎన్నికలలో హింస రెచ్చగొట్టడం, కులమత ద్వేషాలని పెంచి పోషించడం మీదనే ఆధారపడుతూ, ప్రజల వాస్తవ సమస్యల్ని పక్కదారి పట్టిస్తున్నాయని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా కోనసీమలో ఆర్నాబ్ తుఫాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉన్నా, స్థానిక సంస్థల ఎన్నికలను ఒక్కరోజు కూడా వాయిదా వేయకుండా అధికారుల్ని నష్ట నివారణ చర్యల్లో నిమగ్నం కానీయకుండా చేయడం ప్రజల పట్ల బాధ్యతారాహిత్యం అన్నారు. దేశంలో నిరుద్యోగంతో అల్లాడుతున్న యువత, కేంద్ర ప్రభుత్వ అవినీతి అక్రమ చర్యలకు వ్యతిరేకంగా జెన్ జీ ఉద్యమం రావడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంలో దేశం ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి ప్రజల్ని చైతన్యం చేయడానికి ఈ నెల 1 వ తేదీ నుండి 30 వరకు గ్రామ గ్రామన అమరవీరులనుస్మరించుకుంటూ సభలు,సమావేశాలు జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సందర్భంగా ప్రజల్ని చైతన్యం చేస్తామని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రాజబాబు, బి.రమేష్, నాయకులు కొండా దుర్గారావు,కె రామలింగేశ్వర రావు సత్తిబాబు, ఏ ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మడికి సత్యం, కుంచే అంజిబాబు, పి డి ఎస్ యు (వి)రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, కె.మంగాయమ్మ,జాన్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపు



అనపర్తి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గ పరిధిలోని బిక్కవోలు మండలంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచార రథయాత్ర సాగింది. కూటమి ఆధ్వర్యంలో మండలంలోని 13 గ్రామాలను కలుపుకుంటూ ఈ ప్రచార ర్యాలీని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచార ర్యాలీ కాపవరం గ్రామం నుండి ప్రారంభమైంది. అక్కడ నుండి బలభద్రపురం, ఆర్ఎస్ పేట, ఇల్లపల్లి, రంగాపురం, బిక్కవోలు, ఊలపల్లి, పందలపాక,తొస్సిపూడి, కొమరిపాలెం, కొంకుదురు, అరికరేవుల గ్రామాల మీదుగా మేళ్ళూరు వరకు విస్తృతంగా సాగింది. ఆయా గ్రామాల్లో పర్యటించిన సమయంలో స్థానిక మహిళలు అభ్యర్థులకు సాంప్రదా యబద్ధంగా స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు. ఈ మండల స్థాయి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు కూటమి జడ్పీటీసీ అభ్యర్థి నల్లమిల్లి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ అభ్యర్థు లు మరియు టిడిపి ఇంచార్జ్ మనోజ్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో కూట మి అభ్యర్థుల ను అత్యధిక మెజా రిటీతో గెలిపించాలని ఈ సందర్భం గా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన మండల స్థాయి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార పత్రాలను పంపిణీ చేశారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాల పరిశీలనకు విచ్చేసిన కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందం



కాకినాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): ఆర్నబ్ తుఫాను ప్రభావంతో కాకినాడ జిల్లాలో జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరి శీలించి, నష్టాల అంచనా, సహాయక చర్యలు, పునరా వాస కార్యక్రమాలను సమీ క్షించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందం నాయకులు చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని బృందం కాకినాడ జిల్లాకు విచ్చేసింది. ఈ బృందంలో కేంద్ర వ్యవ సాయ, రైతు సంక్షేమ శాఖ అదనపు కమిషనర్ (ఎక్స్‌టెన్షన్) డాక్టర్ ప్రశాంత్ అర్మో రికర్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ హిమా లయ గర్గ్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ/కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ప్రణయ్ గర్గ్, రాష్ట్ర రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవో, రాష్ట్ర విపత్తు నిర్వహణ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత తుఫాను ప్రభావం, జిల్లా లో జరిగిన నష్టం,సహాయక చర్యలకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను కేంద్ర బృందం స్థానిక కలెక్టరేట్ నందు తిలకించింది. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తుఫానుకు ముందు చేపట్టిన అప్రమత్తత చర్యలు, తుఫాను సమయంలో నిర్వహించిన సహాయ,రక్షణ కార్యక్రమాలు, అనంతరం చేపట్టిన పునరుద్ధరణ చర్యలు, వివిధ శాఖలకు వాటిల్లిన నష్టాల వివరాల ను కేంద్ర బృందానికి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం నాయకులు చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ, తుఫాను ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాస్తవ పరిస్థితు లను పరిశీలించడం, జరిగిన నష్టాన్ని అంచనా వేయడం, జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక, పునరావాస చర్యలను సమీక్షించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ పరిశీలన ఆధారంగా కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణలో జిల్లా యంత్రాంగం అనుసరించిన ఉత్తమ విధానాలు, ప్రజలకు ఉపయోగకరంగా నిలిచిన కార్యక్రమాలను నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించాలని సూచిం చారు. ముఖ్యంగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ద్వారా అమలవుతున్న సాంకేతిక ఆధారిత పర్య వేక్షణ, సమన్వయ వ్యవస్థ వంటి ఉత్తమ విధా నాలను నివేదికలో హైలైట్ చేయవచ్చనన్నారు. ఇలా ంటి విధానాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచి, అక్కడి ప్రభుత్వాలు వాటిని అనుసరించేందుకు అవకాశం కల్పిస్తాయని తెలిపారు. ఆర్‌టీజీఎస్ తో పాటు రాష్ట్రంలో అమలవు తున్న ఇతర వినూత్న, ప్రజోపయోగ కరమైన కార్యక్రమాలను కూడా కేంద్ర నివేదికలో పొందుపర చాలని సూచించారు.

తుఫాను ముందస్తు చర్యలు – జిల్లా యంత్రాంగం సమన్వయం:

జిల్లా భౌగోళిక స్వరూపం, తీర ప్రాంత పరిస్థితులు, జనాభా,వ్యవసాయ విస్తీర్ణం,తుఫాను ప్రభావానికి గురయ్యే గ్రామాల వివరాలను జిల్లా కలెక్టర్ కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిం చారు. జిల్లాలోని తీర ప్రాంతంలో 54 ప్రమాదకర తీర గ్రామాలు, మత్స్యకార ఆవాసాలను గుర్తించి ముందస్తు ప్రణాళికలు రూపొందించినట్లు వివరిం చారు. అక్టోబర్ 24 నుంచే అల్పపీడనం, తుఫాను హెచ్చరికలు అందడంతో అన్ని శాఖలను అప్రమత్తం చేశామని, అక్టోబర్ 25 నుంచి మత్స్య కారులు సముద్రంలోకి వెళ్లకుండా నిషేధం విధిం చామని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అక్టోబర్ 26, 27 తేదీల్లో సమీక్షలు నిర్వహించి, అధికారులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు తుఫాను ప్రభావిత,ముంపు ప్రాంతాల్లోని ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు చెందిన ఒక బృందం, ఎస్‌డీఆర్‌ఎఫ్ కు చెందిన మూడు బృందా లను రంగంలోకి దిం చామని వివరించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం,జనరేటర్లు తదితర కనీస సదుపా యాలను ఏర్పా టు చేసినట్లు తెలిపారు. విద్యుత్, టెలికాం, రవాణా, మత్స్య, రెవెన్యూ, వ్యవసాయ తదితర శాఖల మధ్య సమన్వయంతో సహాయ క చర్యలు చేపట్టినట్లు వివరించారు.

తుఫాను ప్రభావం – జరిగిన నష్టం:

తుఫాను ప్రభావంతో జిల్లాలో గంటకు 120 నుంచి 140 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచా యని, కొన్ని ప్రాం తాల్లో అత్యధిక వర్ష పాతం నమో దైందని జిల్లా కలెక్టర్ వివరించారు. వ్యవసాయ, ఉ ద్యానవన రంగాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 55 వేల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నా యని, అందులో 53,878 హెక్టార్ల లో వరి పంట నష్టపోయినట్లు వివరించారు. మొత్తం 86,897 మంది రైతులు నష్టానికి గురైనట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడించాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన రంగాలతో పాటు మత్స్య, విద్యుత్, రహదారులు, గృహ నిర్మాణం తదితర రంగాలకు కూడా నష్టం వాటి ల్లిందన్నారు. జిల్లాలో 579 మత్స్యకార బోట్లు, 1,044 వలలు దెబ్బతిన్నాయని, 1,588 విద్యుత్ స్తంభాలు, 222 ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 214 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు దెబ్బతిన్నట్లు వివరించారు. 88.9 కిలోమీటర్ల ఆర్‌అండ్‌బీ రహదారులు దెబ్బతినగా, ఉప్పాడ ప్రాంతంలో సముద్రపు అలల ఉధృతికి రహదారి, వంతెనకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో 879 చెట్లు కూలిపోగా, వాటిని వెంటనే తొలగించి రహ దారులపై రాకపోకలను పున రుద్ధరించినట్లు తెలిపారు

సహాయక, పునరావాస చర్యలు:

తుఫాను ప్రభావిత ప్రాంతాల నుంచి 11,847 మందిని 63 పునరావాస కేంద్రాలకు తరలించి సురక్షితంగా ఆశ్రయం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు సుమారు 77 వేల ఆహార పొట్లాలు, లక్షకు పైగా మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. పోర్టు ప్రాంతంలో చిక్కుకున్న నలుగురిని ఎస్ఓఎస్ సమాచారం అందిన వెంటనే స్పందించి రక్షించినట్లు తెలిపారు. ఉప్పాడ సమీపంలోని సుబ్బంపేట ప్రాంతంలో సముద్రపు అలల ఉధృతితో సముద్రపు రక్షణ గోడ దెబ్బతిని నీరు ఆవాసా ల్లోకి చేరిన నేపథ్యంలో అర్ధరాత్రి సమయంలోనే పోలీసు, రెవెన్యూ, ఎస్‌డీ ఆర్‌ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వివరించారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పంటలు, గృహాలు, మౌలిక సదుపాయా లకు జరిగిన నష్టానికి సంబంధించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందించేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించామని, మిగిలిన ప్రాంతాల్లో కూడా పంపిణీకి చర్యలు తీసుకుం టున్నామని వివరిం చారు. ముందస్తు హెచ్చరికలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం, ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సకాలంలో తరలించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎన్‌డీఆర్ ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సేవలతో పెద్ద ఎత్తున ప్రాణనష్టాన్ని నివారించగలిగామని జిల్లా కలెక్టర్ వివరించారు.. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు జిల్లా యంత్రాంగం అందించిన వివరాలను పరిశీలించి, సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా నష్టాల తీవ్రతను స్వయంగా అంచనా వేస్తారని తెలిపారు పంట నష్టం, మత్స్య కారుల జీవనోపాధి, గృహాలు, విద్యుత్, రహదారులు తదితర రంగాలకు జరిగిన నష్టాన్ని పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారన్నారు. జిల్లా పోలీస్ శాఖ ద్వారా చేపట్టిన అవగాహన, రెస్క్యూ ఆపరేషన్ లు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ వివరించారు కేంద్ర బృందం జిల్లా పర్యటన కు సహకరించి, వివరాలను ఓపికగా ఆలకించినందుకు జిల్లా యంత్రా ంగం తరపున జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కేంద్ర బృందం నాయకులు శ్రీ చిత్తరంజన్ దాస్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, సహాయ కలెక్టర్ కుమారి ప్రియా, డిఆర్ఓ డాక్టర్ డీ తిప్పే నాయక్, సిపిఓ పి త్రినాథ్, ఆర్డీవోలు ఎస్ మల్లిబాబు పి కృష్ణ మూర్తి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పుర పోరులో ఎన్డీఏ కూటమిదే విజయం

రామచంద్రపురంలో కుటుంబంతో సహా ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): రామచంద్రపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి, కూటమిపార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం ఆదివారం తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిపి రామచంద్రపురం పట్టణంలోని రత్నంపేట శ్రీ బాలగంగాధర్ తిలక్ ఎంపి ఎల్ ప్రైమరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అనంతరం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం తమ పార్టీ అభ్యర్థుల విజయానికి దోహద పడుతుందన్నారు. రామచంద్రపురం మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థితో పాటు మొత్తం 32 వార్డుల్లో కూటమి పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్‌లో మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 35,728 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని,వీరిలో 18,540 మంది మహిళలు, 17,188 మంది పురుష ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పట్టణవ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోందని మంత్రి వెల్లడిం చారు. న్యాయం గెలుస్తుంది.. అభివృద్ధి గెలు స్తుంది.. సంక్షేమం గెలుస్తుం ది.. కూటమి ఐక్యత గెలుస్తుంది.. అని మంత్రి సుభాష్ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ కూటమి ఐక్య మత్యంతో స్థానిక ఎన్నికలను ఎదుర్కొంటు న్నామని వెల్లడించారు. వ్యక్తులు ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం.. పట్టణంలో గడి గోవింద్ అనే కార్యకర్తతో పాటు పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కార్యకర్తలను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మంత్రి సుభాష్ ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో మాదిరి 94% స్ట్రైక్ రేట్ దాటి విజయం సాధిస్తామని గేమ్ ఆ వ్యక్తం చేశారు.

32 వార్డులో క్లీన్ స్వీప్ చేస్తాం : కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం

కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో మొత్తం 32 వార్డులు క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ విలువలకు కట్టుబడి అంతా ఐక్యంతో పని చేశామని, ఎన్డీఏ కూటమి పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి అతలాకుతలమైన నక్కపల్లి కాలనీ



నక్కపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): మండల కేంద్రమైన నక్కపల్లిలోని కేజీబీవీ పాఠశాల సమీప కాలనీలో భారీ వర్షం బీభత్సం సృష్టించింది. కురిసిన కుండపోత వర్షానికి కాలనీ మొత్తం జలమయమైంది. ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం ఉదయం ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. కాలనీలో నిలిచిపోయిన వర్షపు నీటిలోనే నడుస్తూ ప్రతి వీధిని స్వయంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా మంత్రి అనిత పలువురి ఇళ్లకు వెళ్లి బాధితులను పరామర్శించారు. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల ఎదుర్కొం టున్న ఇబ్బందులు, తాగునీటి కొరత, పారిశుధ్య సమస్యలపై స్థానికులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ప్రజలు ఇబ్బంది. పడుతుంటే చూస్తూ ఊరుకోమని, ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. 'వర్షపు నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపడతాం. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, తాగునీటి సమస్యతో పాటు మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి భరోసా ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు

సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం




కరప , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ పాలన సాగిస్తోందని మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కరప మండలంలోని కూరాడ, వాకాడ, పెద కొత్తూరు, కరప, పెనుగుదురు గ్రామాల్లో జడ్పీటీసీ అభ్యర్థిని పంపన రాజేశ్వరి దేవి, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి ప్రాధాన్యమిస్తూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు చదువుకు దూరం కాకుండా, పాఠశాలలకు హాజరయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం జరిగిందని విమర్శించారు. మరోవైపు, మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో సంస్కరణలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు మద్దూరి స్వామి, భోగిరెడ్డి కొండబాబు, కాకర్ల బుజ్జి చౌదరి, గుబ్బల ప్రసాదరావు, చాట్ర ఇమ్మానీయేలు, యాళ్ల పండు, దూడల నారాయణ, ఎలుగుబంట్ల సూరిబాబు, పితాని జయరాం, దూడల నారాయుడు, పెంకే సోమరాజు, పేపకాయల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన కురుమల్ల లలితాదేవి



అనకాపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): పాయకరావుపేట: జనసేన పార్టీ సిద్ధాంతాలు,అధినేత పవన్ కల్యాణ్ ఆశయాల పట్ల ఆకర్షితురాలై పాయకరావుపేట పట్టణానికి చెందిన కురుమల్ల లలితా దేవి జనసేనలో చేరారు. పట్టణంలోని కడిమివారి వీధికి చెందిన ఆమెకు జనసేన నాయకుడు తోట నగేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లలితాదేవి మాట్లాడుతూ, జనసేన పార్టీ లక్ష్యాలు, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత తనను ఆకర్షిం చాయని తెలిపారు. తోట నగేష్ మార్గదర్శకత్వంలో పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. తన తండ్రి కురుమల్ల నాగేంద్రరావు ఇప్పటికే జనసేనలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, ఆయన ప్రోత్సాహంతో తాను కూడా పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, కురుమల్ల నాగేంద్రరావు, అచ్చుతాంబ, పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర, ఇంజరపు నూరిబాబు, ఇంజరపు నరసింహమూర్తి, ఐదో ఎంపీటీసీ సెగ్మెంట్ అభ్యర్థిని ఇంజరపు మోనా, తాటిపాక లోవరాజు, నారపరెడ్డి పద్మ, దేవాది మంగా దేవి, ఆనుమకొండ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్



కాకినాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షించారు. గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, తుని మున్సిపాలిటీలతో పాటు ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల ను, ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తును సీసీ కెమెరాల ద్వారా ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల బందోబస్తును మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ప్రవేశపెట్టిన ట్రేస్ అప్లికేషన్, కమాండ్ కంట్రోల్ డ్యాష్‌బోర్డ్ పనితీరును ఈ సందర్భంగా పరిశీలించారు. ట్రేస్ అప్లికేషన్ ద్వారా ఏ ప్రాంతంలో ఏ పోలీసు వాహనం విధుల్లో ఉందో, ఏ మార్గంలో ప్రయాణిస్తుంది మరియు అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన వెంటనే సంబంధిత వాహనాలు ఎంత సమయంలో స్పందిస్తున్నాయనే అంశాలను ఎస్పీ డ్యాష్‌బోర్డ్ ద్వారా సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పోలీసుల కదలి కలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాలకు తక్షణమే అదనపు బలగాలను తరలించేలా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిం చాలని ఎస్పీ ఆదేశించారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన బందోబస్తు కొనసాగిం చాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే, పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్సులు సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్‌కు చేరే వరకు విధుల్లో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నియమించిన సాయుధ బలగాలు నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.

03 - 11 - 2026
అక్టోబర్
మంగళవారం
గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

పాల్తేరుకు రూ.2 కోట్ల..అభివృద్ధి నిధులు

అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎంపీటీసీకి ప్రత్యేక నిధులు : ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : పాయకరావుపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇస్తామని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రకటించారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కూటమి ఎంపీటీసీ అభ్యర్థికి రూ. 2 కోట్ల నిధులు కేటాయించి, సంబంధిత గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని వెల్లడించారు. పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థి శ్రీరంగం భ్రమరేశ్వరి, టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి కొంకిపూడి గౌరీ వెంకటలక్ష్మి, జనసేన ఎంపీటీసీ అభ్యర్థి దేవవరపు కన్నారావుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో సుమారు రూ. 5 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నా మని, ఇందులో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు పాయకరావు పేట నియోజకవర్గానికి వస్తున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా సుమారు 50 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొ న్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు .ఎన్నికల అనంతరం మహిళల కోసం అయోధ్య, కాశీ పుణ్యక్షేత్రాల దర్శనానికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. పాయకరావుపేట పీఏ సీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజు బాబు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి, గెద్దం బుజ్జి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు, జనసేన నాయకులు తోట నగేష్, బిజెపి నాయకులు రవిరాజు, శ్రీరంగం రమేష్, కొంకి పూడి రమేష్, అనిశెట్టి వెంకటసూరి తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో పోలింగ్ కేంద్రాలను

పరిశీలించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం. గౌతమి



నిడదవోలు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం. గౌతమి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా మోడరన్ జూనియర్ కళాశాల, టక్కర్ బాబు పేట ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలతో ఏర్పాటు చేసిన చార్టులను పరిశీలించి, ఓటర్లకు అందు బాటులో ఉంచిన సమాచారాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సజావుగా సాగుతున్న తీరును నమీక్షించారు. అనంతరం నిడదవోలు విమెన్స్ డిగ్రీ కళాశాలలోని లైబ్రరీ బ్లాక్, కామర్స్ బ్లాక్‌లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శిం చారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, కేంద్రాల్లో అందు బాటులో ఉన్న వసతులు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా, ఎన్నికల సంఘం మార్గ దర్శకాలకు అనుగుణంగా నిర్వహించేం దుకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పర్యటనలో నిడదవోలు మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, తహసీల్దార్ బి. నాయక్ తదితరులు జిల్లా సాధారణ పరిశీలకుల వెంట ఉన్నారు.

గొల్లప్రోలు, పిఠాపురంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్



కాకినాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): కాకినాడ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ గొల్లప్రోలు, పిఠాపురం పట్టణాల్లోని పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి, పోలింగ్ సరళిని, భద్రతా ఏర్పాట్లను పరిశీలిం చారు. మొదట గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు, సీఐ చైతన్య కృష్ణ, గొల్ల ప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం పిఠాపురంలోని ఓబీఎస్ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ ప్రక్రియను, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న కాకినాడ డీఎస్పీ ఎన్.ఎస్.వి.కె. దుర్గా రావు, పిఠాపురం సీఐ జి.వి.వి. సత్య నారాయణ, పిఠాపురం టౌన్ ఎస్సై వి. మణికుమార్ మరియు ఇతర అధి కారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాం తంగా, సజావుగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు నిర్వహిం చాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో అమలులో ఉన్న నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని, అనధికార వ్యక్తులు గుమిగూడకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటిం చాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసు కుంటా మని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఎస్పీ వెంట ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి.వి. త్రినాథ్ మరియు ఇతర సిబ్బంది ఉ న్నారు.

10న అర్ణబ్ తుఫాన్ పంట నష్టం తుది జాబితా

అమరావతి, నవంబర్ 02 (గ్లోబల్ వార్త): అర్ణబ్ తుఫాన్ పంట నష్టంపై అంచనాలను ఈ నెల 6వ తేదీ నాటికి పూర్తి చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ క్షేత్రస్థా యి అధికారులను ఆదివారం ఆదేశించారు. తుఫాన్ కారణంగా నష్టపో యిన రైతుల జాబి తాలను సామాజిక తనిఖీలు, ఫిర్యాదుల పరిష్కా రం కోసం ఈ నెల 7, 8, 9 తేదీల్లో రైతుసేవా కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచిం చారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి బృందాలతో ధ్రువీ కరించిన తర్వాత ఇన్‌పుట్ సబ్సిడీకి సంబం ధించిన ప్రతిపాదనలు, రైతుల వివరాలతో పాటు తుది జాబితాను జిల్లా కలెక్టర్ల ద్వారా ఈ నెల 10లోగా వ్యవసాయ శాఖ డైరెక్టరేట్‌కు సమర్పిం చాలన్నారు. కాగా, ఒక పంట కాలంలో పలుమార్లు నష్టం జరిగినా, ఒకే రైతు వేర్వేరు ప్రాంతాల్లో సాగు చేసినా.. మొత్తం నష్టం విస్తీర్ణం ఒక్కో రైతు రెండు హెక్టార్ల(5 ఎకరాలు)కు ఇన్‌పుట్ సబ్సిడీ పొందటానికి అర్హులని తెలిపారు.

గాజువాకలో పై చేయి

గాజువాక , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): గ్రేటర్ మున్సిపాలిటీ ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం పరిధిలో 22 వార్డులు ఉండగా ఉన్నాయి. దీనిలో ఈరోజు జరిగినటువంటి ఎన్నికల్లో వైసీపీకి ఐదు నుండి ఆరు వార్డులు. జనసేనకు రెండు నుండి మూడు వార్లు సుమా రుగా 14 వార్డులు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు గెలవడానికి అవకాశం ఉంది . దీంతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన 100వ వార్డు లో విజయానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గాజువాక ప్రాంతం మొత్తంలో ఇద్దరు లేదా ముగ్గురు స్వతంత్రులు గెలవడానికి పూర్తిగా అవకాశాలు ఉన్నాయి ఓటింగ్ సరళి తక్కువ అవడం వలన మెజార్టీ పరిస్థితి ఎలా ఉన్నా తొక్కు ఓట్లతో ఓడిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ధన ప్రవాహం అధికంగా ఉన్నప్పటికీ ఓటర్ల చైతన్యం ఆ తీరులో కనిపించలేదు. వెయ్యి రూపాయల నుండి 2500 రూపాయలు వరకు వాటకు పంచినప్పటికీ చాలామంది ప్రజానేకం ఓటు వేయడానికి అసంతృప్తిగానే ఉన్నారు. ప్రధానంగా కూటమికి ఉక్కు నిర్వాసిత కాలనీలో ఎదురుగాలి ఎక్కువగా కనిపించింది. ఒకపక్క నిర్వాసితుల సమస్య. కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపు , విశాఖ ఉక్కు పరిరక్షణలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని గాజువాక పరిసర ప్రాంత ప్రజలకు బలమైనటువంటి నమ్మకం. దీనివల్ల తెలుగు దేశానికి ఓ భారీ నష్టం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. విశాఖ నగర్ మేయర్ గా పోటీ చేసిన శ్రావణి సరిపు పెద్దగా ఉపయోగపడకపోవడం, వైసీపీ నుండి పోటీ చేసిన కళ్యాణి ఎమ్మెల్సీగా ఆవిడ పనిచేసిన తీరు వైసిపి ఓటు బ్యాంకు ని పెంచుకోవడానికి కొంత దోహద పడింది. జనసేన కారణంగా గాజువాక ప్రాంతంలో కొన్ని వార్డులు దక్కించుకు న్నప్పటికీ రెబల్స్ వలన ఏ అభ్యర్థి ఎన్ని ఓట్లతో ఓడిపోతాడు అనేటువంటి భయం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తల కు వెంటాడుతుంది. కొంతమంది కార్యకర్తలు బుజ్జగించినప్పటికీ తెర వెనక రాజకీయాలకు తెర తీశారని కార్యకర్తల బహిరంగంగానే విమర్శ చేసుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ మంగళవారం గ్రేటర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ఆధారంగా విశాఖ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది అని స్థానికులు విశ్లేషిస్తున్నారు

పక్కా ప్రణాళిక, పటిష్ట భద్రతా చర్యలతో

ప్రశాంతంగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు



విశాఖపట్నం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నగర పోలీసు శాఖ విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహిం చేందుకు నగర వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయం తో విధులు నిర్వహించారు. సమస్యాత్మక, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు, డ్రోన్ కెమెరాలు, సీసీ కెమె రాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ, ఫోర్ వీలర్స్ తో పాటుగా ఖచ్చిత ముగా తగు ద్విచక్ర వాహనాలతో నిరంతర పెట్రోలింగ్ బృందాలు విస్తృతంగా గస్తీ నిర్వహించాయి. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుం డా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్టమైన పోలీసు భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి, అక్కడ నిరంతర పహారా ఏర్పాటు చేయడం జరిగింది. నవంబర్ 03న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు – నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., పోలింగ్ బూత్ ల నుండి బ్యాలెట్ బాక్సులు తీసుకువస్తున్న రూట్ బస్సుల పార్కింగ్ ఏరియాలను, పార్కింగ్ సైనేజ్ బోర్డుల ను , బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత, పార్కింగ్, ఎంట్రన్స్ మరియు ఎక్సిట్ లను ఇతర ఏర్పాట్లను మరొమారు స్వయముగా పరిశీలించి,అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన పోలీసు కమిషనర్. నవంబర్ 03వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి నగర పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద బహుళ అంచెల భద్రత, బందో బస్తు, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగినది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగినది.

గొల్లపూడిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ఆత్మీయ సమావేశం

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలి : ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): విజయవాడ రూరల్ మండలం, మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ఆత్మీయ సమావేశం గొల్లపూడిలోని పద్మావతి కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు. కూటమి నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య ఆత్మీయతను పెంపొందిం చడంతో పాటు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాల్సిన అంశాలపై సమావేశంలో చర్చించారు.విజయవాడ రూరల్ మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా నూతలపాటి బాల కోటేశ్వరరావు (బాల)ను తెలుగుదేశం, జనసేన పార్టీల అభ్యర్థులు బలపరిచారు. కూటమి అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేస్తూ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కూటమి నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచింది. విజయవాడ రూరల్ మండలంలో కూటమి బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలనే సంకల్పాన్ని ఈ ఆత్మీయ సమావేశం చాటిచెప్పింది.

గాజువాక రాజకీయాల్లో ప్రజా సమస్యలే కీలకం

విశాఖపట్నం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): గాజువాక నియోజకవర్గంలో రాజకీయంగా పైచేయి సాధించేందుకు ప్రధాన పార్టీల మధ్య పోటీ కొనసాగుతోంది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈ ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలు, కార్మికుల సమస్యలు, రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ వంటి అంశాలు ప్రజా చర్చలో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. గాజువాక పరిసర ప్రాంతాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్‌తో పాటు పలు పరిశ్రమలు ఉండటంతో కార్మికుల ఉపాధి, కాంట్రాక్టు కార్మికుల భద్రత, స్థానిక యువతకు ఉ ద్యోగావకాశాలు వంటి అంశాలు రాజకీయంగా ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమానికి రాజకీయ పార్టీలు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉంది. పలు ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, వర్షపు నీటి పారుదల, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రజలు దృష్టి సారిస్తున్నారు. వేగంగా విస్తరిస్తున్న నివాస ప్రాంతాల్లో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం స్థానిక ప్రజాప్రతినిధులకు ముఖ్యమైన బాధ్యతగా మారింది. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే హామీల కంటే, ఎన్నికల అనంతరం వాటిని ఎంతవరకు అమలు చేస్తారన్నదే ప్రజలకు ముఖ్యమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, స్థానిక యువతకు ఉపాధి, కార్మికుల సంక్షేమం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే అసలైన పరీక్ష రాజకీయ పార్టీలు ఎన్నికల విజయాన్ని మాత్రమే లక్ష్యంగా పెట్టుకోకుండా, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

ప్రశాంతంగా ముగిసిన జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికలు

- 120 వార్డుల్లో 51.47 శాతం పోలింగ్ నమోదు
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు లేకుండా పోలింగ్ పూర్తి
- నవంబర్ 3న ఏయూలో ఓట్ల లెక్కింపు.. రెండు రౌండ్లలో పూర్తి చేసేలా ఏర్పాట్లు
- సీపీ, జీవీఎంసీ కమిషనర్ లతో కలిసి వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



విశాఖపట్నం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త): విశాఖపట్నం నగరంలో జీవీఎంసీ రెండో సాధారణ ఎన్నికల పోలిం గ్ ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగి సిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. సాయంత్రం ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ కాంప్లెక్స్ భవనంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు.జీవీఎంసీ పరిధిలోని 120 వార్డుల్లో మొత్తం 18,37,901 మంది ఓటర్లకు గాను 9,45,915 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొత్తం 51.47 శాతం పోలింగ్ నమోదైందని స్పష్టం చేశారు. వీరిలో 4,55,395 మంది పురుషులు, 4,90,519 మంది మహిళలు ఓటు వేశారని వివరించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించామని, సాయంత్రం 5 గంటలకు క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ టోకెన్లు అందించి ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు. దీంతో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 7 గంటల నుంచి 7.15 గంటల వరకు కూడా పోలింగ్ కొనసాగిందన్నారు. మొత్తం 1,990 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని, నగరవ్యాప్తంగా ఎలాంటి ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు లేదా ఘటనలు నమోదు కాలేదని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో సుమారు 15 వేల మంది సిబ్బంది పాల్గొన్నారని, 201 రూట్లలో పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపునకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ బృందాలు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి చేరుకుని, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని కేటాయించిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచే ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. ఇటీవల తుపాను ప్రభావంతో జిల్లా యంత్రాంగం, జీవీఎంసీ, పోలీస్ శాఖలు సహాయక, పునరావాస కార్యక్రమాల్లో నిమగ్నమైనప్పటికీ ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన 15 వేల మంది సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, ఓటర్లు, మీడియా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 113 కౌంటింగ్ హాళ్లలో ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం 1,507 కౌంటింగ్ టేబుళ్లు, సుమారు 5,000 మంది సిబ్బం దిని నియమించినట్లు వెల్లడించారు. గరిష్టంగా రెండు రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందిం చామన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో ఒకవైపు మేయర్ పదవికి సంబంధించిన బ్యాలెట్ పత్రాలు, మరోవైపు వార్డు సభ్యుల బ్యాలెట్ పత్రాల లెక్కింపు చేపడ తామన్నారు. ఉదయం 7 గంటలకు అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములు తెరిచి, కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని వివరించారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించిన విధంగానే ఓట్ల లెక్కింపును కూడా పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రాప్తాడు ఘటనపై ప్రభుత్వం సీరియస్!

- బాధిత విద్యార్థిని కుటుంబానికి
- అండగా ఉంటాం : "హోంమంత్రి అనిత"
- నిందితుడిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తాం- వంగలపూడి "అనిత"
- బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం



నక్కపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన అమానుష ఘటనను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా ఖండించారు. ఈ దారుణ ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత, బాధిత విద్యార్థిని తల్లితో ఫోనులో మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారిపై దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుం టుందని స్పష్టం చేశారు. సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం బాధిత విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు హోంమంత్రి తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చినట్లు వెల్లడించారు.

ఈ ఘటనకు పాల్పడిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని హోం మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థిని త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీపడబోదని, ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

చీడికలో ఘోర అగ్నిప్రమాదం

- గిరిజన కుటుంబాలు రోడ్డున
- ప్రభుత్వం తక్షణ సాయం
- అందించి ఆదుకోవాలి - సీపీఎం డిమాండ్



నక్కపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : నక్కపల్లి మండలం చీడిక గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గిరిజన కుటుంబాలు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. గ్రామానికి చెందిన గిరిజనులు శెట్టి గోపి, శెట్టి రాజుబాబులకు చెందిన కమ్మల ఇళ్లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధితులు కట్టుకున్న బట్టలతోనే బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది.అయితే ఇంట్లో ఉన్న నిత్యావ సర వస్తువులు, బియ్యం, దుస్తులు, పిల్లల చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు సహా ఏ ఒక్క వస్తువు కూడా మిగలకుండా పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం. సత్య నారాయణ, ఎం. రాజేష్, సీపీఎం నక్కపల్లి మండల జెడ్పీటీసీ అభ్యర్థి యాదగిరి నవీన్ లు సంఘటనా స్థలానికి చేరుకుని కాలిపోయిన ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద గిరిజన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు ప్రభుత్వం ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, వారి పత్రాలు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతానికి తక్షణ జీవన భృతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నారావు, రమణ, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



కాకినాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు స్వేచ్ఛా యుత వాతావరణం లో నిర్వహిం చేందుకు చేపట్టిన భద్రతా ఏర్పాట్లలో భాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదివారం క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా పెద్దాపురం పట్టణం లోని లూథరన్ హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శిం చి అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షం గా సమీక్షించారు. అక్కడ విధుల్లో ఉన్న పెద్దాపురం సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ మరి యు ఇతర బందోబస్తు అధి కారులకు విధి నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు .అనంతరం సామర్ల కోట పట్టణానికి చేరుకున్న జిల్లా ఎస్పీ , బ్రౌన్‌పేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మరియు యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అప్రమత్తతను, బందోబస్తు తీరును పరిశీలించిన ఆయన, సామర్లకోట సీఐ ఎ. కృష్ణ భగవాన్, సీఐ జి. శ్రీనివాసులు తదితర పోలీసు అధికారులకు బందోబస్తు సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓటర్లు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, క్రైమ్ సీఐ పి.వి. త్రినాథ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

తప్పనిసరిగా పళ్ళు తోముకోవాలి : డా అడ్డాల



కాకినాడ , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : స్థానిక అడబాల ట్రస్ట్ వద్ద నేషనల్ బ్రష్ డే సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ చే మహిళల కు సరైన బ్రష్షింగ్ విధానం పైన అవగాహన కల్పించి, అందరికీ టూత్ బ్రష్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ " ప్రతి సంవత్సరం నవంబర్ 1న నేషనల్ బ్రష్ డే గా జరుపుకుంటారని, దంతాల సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ రోజును ప్రత్యేకంగా నిర్వహిస్తారని, "2 x 2" దంత సంరక్షణ నియమం అందరూ పాటించాలని, ఉదయం నిద్రలేచిన వెంటనే ఒకసారి, రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా పళ్ళు తోముకోవాలని, ప్రతిసారీ కనీసం 2 నిమిషాల పాటు దంతాల అన్ని భాగాలను కవర్ చేస్తూ తోముకోవాలని,చిగుళ్ళు దెబ్బతినకుండా ఉండేందుకు ఎప్పుడూ 'సాఫ్ట్" బ్రష్‌ను మాత్రమే ఎంచుకోవాలని, పళ్ళ పైన, లోపల మరియు నమిలే భాగాలపై బ్రష్‌ను 45 డిగ్రీల కోణంలో ఉంచి మృదువుగా వృత్తాకారంలో తోమాలని, గట్టిగా తోమడం వలన పంటి పైపొర అరిగిపోతుం దని,తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్ మరియు జిగటగా ఉండే ఆహారాలను తగ్గించాలని, ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్ట్‌ను ఉపయోగించడం వల్ల దంత క్షయం రాకుండా ఉంటుందని, ఎలాంటి నొప్పులు లేకపోయినా సంవత్సరానికి కనీసం రెండు సార్లు (ప్రతి 6 నెలలకొకసారి) దంత వైద్యుని కలిసి దంత పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, మహిళలు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో మున్సిపల్

పోలింగ్ నిర్వహణ నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



అమలాపురం , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమలాపురం అర్బన్ పరిధిలో మొదటి వార్డులో ఆర్డీవో ఆఫీస్ నందు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణ శాంతియుత వాతావరణం లో జరిగే విధంగా అధికారులు సత్వరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హలో జిల్లాలో మూడు నియోజకవర్గాలలో పట్టణ స్థానిక సంస్థల 91 వార్డులలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ మౌలిక సదుపాయాలను పర్యవేక్షించారు. అదేవిధంగా జిల్లా లో మూడు పట్టణ స్థానిక సంస్థలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందో బస్తు సీసీటీవీ నిరంతర నిఘా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలియజేశారు. కలెక్టర్ వెంట అమలాపురం మున్సిపల్ కమిషనర్ ఎం నిర్మల్ కుమార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి



తాళ్లరేవు , నవంబర్ 01 (గ్రేటర్ టుడే) : ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబం ధించి పోటీలో ఉన్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని నీలపల్లి ఎంపిటీసీ టీడీపీ, అభ్యర్థి, కూటమి ఎంపీపీ అభ్యర్థి చిట్టూరి నాగమణి కలికి మూర్తి కోరారు. నీలపల్లి పంచాయితీలో చిట్టూరి నాగ మణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, మహిళలు పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మద్దతుతో పోటీ చేస్తున్న తమకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్కా రెడ్డి, కాలా సత్తిబాబు, గంటా గోపి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కూలిన వృక్షాలను తొలగిస్తున్న వాకర్స్



కాకినాడ , నవంబర్ 01 (గ్రేటర్ టుడే) : ఇటీవల సంబవించిన తుఫాను వల్ల డి మార్ట్ సమీపాన ఉన్న శ్రీవిద్య కాలనీ ఉద్యానవనంలో భారీ వృక్షాలు కూలి వాకర్స్ కు తీవ్ర ఆటంకం కలిగిందని ఉద్యానవన కమిటీ కార్యదర్శి నరసింహ రావు తెలిపారు. ఉదయం వాకర్స్ అందరూ కలిసి శ్రమదాన రూపంలో భారీ వృక్షాలను తొలగించే కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహిం చారు.

నరసింహారావు మాట్లా డుతూ 9 భారీ వృక్షాలు కులాయని వాటిలో ఐదు వృక్షాలను తొలగించామని చెప్పారు.ఈ తుఫాను వల్ల పార్కులో భారీ నష్టం ఏర్పడిం దని మిత్రులైన వాకర్స్ సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇటీవల విద్యుత్ దీపాల పునరుద్ధీకరణ కార్యక్రమం కూడా మిత్రులు సహకారంతో పూర్తి చేసామని అన్నారు. కూలిన వృక్షాల స్థానంలో కొత్తవి నాటేందుకు చర్యలు తీసుకుంటామని త్వరలో కమిటీ సభ్యుల సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నరసింహారావు చెప్పారు. కార్పొరేషన్ అధికారులు సహకారంతో పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన కమిటీ అధ్యక్షులు అల్లు మిల్లి లక్ష్మీనారాయణ, వేమూరి నరసింహారావు, రామకృష్ణ, లాయర్ సతీష్,చిలుకూరి బాబురావు, సత్యం, పార్థసారథి,అర్జునరావు, సుబ్బారావు, గంగాధర్, గణేష్, మూర్తి,డాక్టర్ పరశురామ్, రఘోత్తమ, రమామణి, మౌనిక తో పాటు పలువురు శ్రమదానంలో పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి విస్తృత ప్రచారం



తాళ్లరేవు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : తాళ్లరేవు మండలం పటవల 1 స్థానంలో ఎన్డీఏ కూటమి నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెక్క అయ్యారావు (అజయ్ వర్మ) విస్తృత ప్రచారం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని శాంతి మూల రామణ పాలెం కొత్తూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో అటు కేంద్రం ఇటు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, గ్రామ అభివృద్ధి కూడా చెందేం దుకు కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలని కోరారు. కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీని అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సమైక్య అధ్యక్షుడు బిజెపి నాయకులు టిల్లపూడి నాగేశ్వరరావు కరిమల స్వామి మోకా కస్తూరి, సిద్ధన సీతా రామయ్య, ఓలేటి కామేశ్వర రావు, దాసరి కుమారస్వామి, మోకా రమేష్, పులపుకూర కృష్ణ, రెడ్డి సుబ్రహ్మణ్యం వాసంశెట్టి గోవిందు వత్సవాయి అప్పల నరసింహారాజు, వత్సవాయి రాజబాబు వత్సవాయి సీతా రామరాజు, పలివెల నాగేశ్వర రావు, కింతాడ సత్తిబాబు, చోడి శెట్టి వీరబాబు, పితాని శేఖర్ ఓలేటి మహేష్ అరదాడి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలి



తాళ్లరేవు , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : తాళ్లరేవు మండలం జార్జిపేట ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నీడి నాని విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ తమ పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆదర్శ భావాలతో పరిపాలన సాగిస్తు న్నారన్నారు. ఆయన స్ఫూర్తితో రాజకీయాలలో ఉన్నామని ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీని అందించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దండుమేను సుజాత, గంట ప్రభావతి, వడుగు దుర్గ,చిక్కాల సుబ్బారావు, ఓలేటి నరసింహమూర్తి, భారతి చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

మంగవరం అభివృద్ధికి ప్రత్యేక హామీలు

మంగవరం గ్రామంలో ఎన్టీఏ ప్రచారంలో హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : పాయకరావుపేట: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగవరం గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా పాయకరావుపేట నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకురావడం విశేషమన్నారు. 2014--19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మంగవరం అభివృద్ధి పనులు జరిగాయని, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి హోంమంత్రి అనిత కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంగవరం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఇరువురు నాయకులు ప్రజలను కోరారు.

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక

సాయం అందించండి : చంద్రబాబు

ఒకటి తరువాయి

ముఖ్యంగా కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని తెలిపారు. కరవును తట్టుకునేందుకు రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహిస్తుంటే, ఇప్పుడు ఆ పంటలు కూడా తుపానుల బారిన పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆక్వా కల్చర్ రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లిందని, మత్స్యకారుల పడవలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో హుద్ హుద్, తిత్లీ, మొంథా వంటి తుపానులు కూడా రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశాయని ప్రస్తావించారు. ప్రస్తుతం 7 వేల మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని, సహాయక చర్యలను ఆర్టీజీఎస్ ద్వారానే పర్యవేక్షిస్తున్నామని సీఎం వివరించారు. కేంద్ర బృందం త్వరితగతిన తమ సిఫార్సులను కేంద్రానికి అందించి, రాష్ట్రానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కేంద్రం అందించే సత్వర సాయం, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఎంతో ఊరటనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

అర్నబ్' తుపానుతో పోలిస్తే 'మురసు' తీవ్రత తక్కువే.. అయినా అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

'అర్నబ్' తుపానుతో పోలిస్తే 'మురసు' తీవ్రత తక్కువే అయినా, అధికార యంత్రాంగం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. 'మురసు' తుపాను సన్నద్ధతపై అమరావతిలోని రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రం (ఆర్టీజీ) నుంచి ఆయన సోమవారం మరోసారి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్సులో రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన దాదాపు 45 వేల మంది క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. 'మురసు' తుపాను ప్రభావంతో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని సీఎం తెలిపారు. ముఖ్యంగా పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ రోజు రాత్రి 12 గంటల నుంచి రేపు రాత్రి 12 గంటల వరకు కోస్తాంధ్రపై తుపాను ప్రభావం ఉంటుందని, రాష్ట్రంలోని 848 స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల పరిధిలో దీని ప్రభావం కనిపించవచ్చని అంచనా వేశారు. ప్రతి గంటకూ రియల్ టైమ్ లో తుపాను హెచ్చరికలను ప్రజలకు జారీ చేయాలని సూచించారు. తుపాను కారణంగా నాగార్జునసాగర్, పులిచింతల, బుడమేరు క్యాచ్‌మెంట్ ఏరియాలకు వరద ప్రవాహాలు వస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా బుడమేరుకు మంగళవారం నాటికి 30 వేల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని, దీనిపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని జలవనరుల శాఖను ఆదేశించారు. అదేవిధంగా, నవంబర్ 4వ తేదీ నాటికి కృష్ణా నదిపై ఉన్న ప్రకాశం బ్యారేజీకి 2.75 లక్షల క్యూసెక్కుల మేర వరద రావొచ్చని, ఆ తర్వాత తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. గుండ్లకమ్మకు కూడా వరద ప్రవాహం ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకూలే అవకాశం ఉన్నందున, పునరుద్ధరణ పనుల కోసం 5 వేల మంది సిబ్బందిని సిద్ధం చేశామని సీఎం తెలిపారు. గుంటూరు, నెల్లూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థకు అంతరాయం కలగవచ్చని, సరఫరాలో సమస్య తలెత్తిన వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 14,760 చిన్న నీటిపారుదల చెరువులకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆక్వా, హార్టీకల్చర్ రంగాలపై ప్రభావం ఉంటుందని అప్రమత్తం చేశారు. గతంలో అర్నబ్ తుపాను సమయంలో ముందస్తు జాగ్రత్తలతో నష్టాన్ని చాలావరకు తగ్గించగలిగామని గుర్తుచేశారు. ఈసారి కూడా ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గిస్తే ప్రజల్లో ప్రభుత్వ పట్ల భరోసా పెరుగుతుందని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, తుపాను షెల్టర్లకు తరలించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చిన్నపాటి నిర్లక్ష్యం కూడా చూపరాదని, తుపాను తీరం దాటేంత వరకు పూర్తి సన్నద్ధంగా ఉండాలని గట్టిగా ఆదేశించారు.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం

రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ నిరంతరం చర్చించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పులివెందులలో హింస సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినా కూటమి నేతలు సంయమనం పాటించారని అభినందించారు. త్వరలో జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఒకవైపు ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ, మరోవైపు 'అర్నబ్', 'మురసు' తుపానుల సహాయక చర్యలను సమర్థంగా చేపడుతున్నామని, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను గాడిలో పెట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబరు 5న జరగనుండగా, నవంబరు 7న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

దోహా చర్చల నుంచి వెనుదిరిగిన ఇరాన్!

ఒకటి తరువాయి

నెలకొంది. అమెరికాతో చర్చలకు సెప్టెంబరులో ఇరాన్ రూపొందించిన ఏడు దశల ప్రణాళికే ప్రాతిపదికగా ఉందని బఘూయీ వెల్లడించారు. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, ఇరాన్‌పై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయడం ఈ ప్రణాళికలో ప్రధాన అంశాలు. తొలుత ఏడు రోజుల వ్యవధిలో అమలు చేయాలని భావించిన ఈ ప్రణాళికను ఇప్పుడు రెండు రోజుల్లోనే అమలు చేయగలమని ఇరాన్ ప్రతిపాదిస్తోంది. అమెరికాతో సందేశాల మార్పిడి, చర్చల సౌలభ్యం కోసం ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాదీ దోహాలో పర్యటించారు. ఖతార్ మధ్యవర్తుల ద్వారా వాషింగ్టన్‌కు ఇరాన్ అభిప్రాయాలను చేరవేసినట్లు బఘూయీ వివరించారు. ఈ దౌత్య ప్రక్రియలో ఇరాన్ ప్రతిపాదనలే ప్రధాన చర్చనీయాంశంగా ఉన్నాయని తెలిపారు. అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని తొలగించకుండా, ఇరాన్ డిమాండ్లను గౌరవించకుండా తుది ఒప్పందం సాధ్యం కాదని బఘూయీ స్పష్టం చేశారు. ఇరాన్ చట్టబద్ధమైన అవసరాలను పరిష్కరించిన తర్వాతే హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, అక్కడ భద్రత కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సైతం ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఒప్పందం కుదిరి తమ షరతులు నెరవేరితే గతంలో ప్రతిపాదించిన ఏడు రోజుల గడువుకు బదులుగా కేవలం రెండు రోజుల్లోనే హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇరాన్ తొలుత చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. ఇరాన్ ప్రతిపాదన అమలుకు అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని తొలగించడంతోపాటు తమ డిమాండ్లను అంగీకరించాలని బఘూయీ స్పష్టం చేశారు. ఈ విషయంలో వాషింగ్టన్ నుంచి వచ్చే స్పందనపైనే తదుపరి పరిణామాలు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. మరోవైపు ఇరాన్ ప్రతిపాదనలోని అంశాలపై అమెరికా నుంచి ఇంకా తుది అంగీకారం వెలువడలేదు. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన మార్గం. ఈ మార్గంలో అంతరాయాలు ఏర్పడితే అంతర్జాతీయ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ఈ జలసంధిని తిరిగి తెరవడంపై జరుగుతున్న చర్చలను ప్రపంచ దేశాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. అమెరికాలో నవంబరు 3న జరగనున్న మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ఫలితాలపై ఇరాన్ అభిప్రాయాన్ని ప్రశ్నించగా.. ఈ ఎన్నికలతో అమెరికా కొత్త దేశంగా మారుతుందని తాము ఆశించడం లేదని బఘూయీ వ్యాఖ్యానించారు. మరోవైపు ఎన్నికలకు ముందు ఇరాన్‌పై కొత్త దాడులు చేపట్టబోమని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో జరుగుతున్న చర్చలు సానుకూలంగా ఉన్నాయని పేర్కొన్నప్పటికీ, భవిష్యత్తులో సైనిక చర్యలకు పాల్పడే అవకాశాన్ని పూర్తిగా తోసిపుచ్చలేదు. దీంతో దౌత్యపరమైన ప్రయత్నాలు ఒకవైపు కొనసాగుతుండగా, మరోవైపు సైనిక ఉద్రిక్తతలపై ఆందోళనలు నెలకొన్నాయి. మొత్తంగా పరిశీలిస్తే.. దోహా నుంచి ఇరాన్ ప్రతినిధులు వెళ్లిపోయినప్పటికీ అమెరికాతో దౌత్య సంప్రదింపులు కొనసాగుతున్నాయి. రెండు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని తెరిచే ప్రతిపాదన, అమెరికా నౌకాదళ దిగ్బంధనం ఎత్తివేత, ఇరాన్ డిమాండ్లపై చర్చలే ఇప్పుడు కీలకంగా మారాయి. ముసాయిదా ప్రతిపాదనపై తదుపరి సమావేశం జరిగితే ఇరు దేశాల మధ్య ఒప్పందంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

తొలగింపబోమన్నది! : అమిత్ షా

ఒకటి తరువాయి

పాలన నుంచి నగరానికి విముక్తి కల్పించడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సర్దార్ పటేల్ నిజాం పాలకులను లొంగదీసుకోవడం వల్లే హైదరాబాద్ విముక్తి సాధ్యమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఓటు బచావో ర్యాలీపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. అది ఓటు హక్కును కాపాడే ర్యాలీ కాదని, చొరబాటుదారులను కాపాడే కార్యక్రమమని ఆరోపించారు. రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా చొరబాటుదారులకు ఓటు హక్కు దక్కనివ్వబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లాలని అమిత్ షా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన చిరంజీవి, రామ్ చరణ్

సోమవారం నాడు హైదరాబాదులో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిశారు. ఇటీవల సినీ పరిశ్రమను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తున్న ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), డీప్‌ఫేక్ టెక్నాలజీల దుర్వినియోగంపై వారు హోంమంత్రికి తమ ఆవేదనను తెలియజేశారు. ఈ సమస్యపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి ఆందోళనను సావధానంగా విన్న అమిత్ షా, ఈ అంశాన్ని తక్షణమే పరిశీలించి కఠినమైన నిబంధనలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీపై చిరంజీవి, రామ్ చరణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "గౌరవనీయ హోంమంత్రి అమిత్ షా గారిని కలవడం సంతోషంగా ఉంది.

ఏఐ, డీప్‌ఫేక్ టెక్నాలజీల దుర్వినియోగం వల్ల కళాకారుల హక్కులు, గౌరవానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందన్న నా ఆందోళనను ఆయనతో పంచుకున్నాను. ఆయన మా సమస్యను అర్థం చేసుకుని, ఈ అంశాన్ని ప్రభుత్వం వెంటనే పరిశీలిస్తుందని, కఠినమైన నిబంధనలు, శిక్షలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వాలని సూచించారు. ఈ వ్యవహారాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు సమన్వయం చేస్తారని తెలిపారు. ఆయన హామీకి కృతజ్ఞతలు" అంటే చిరంజీవి ట్వీట్ చేశారు. రామ్ చరణ్ స్పందిస్తూ.. "ఈ రోజు నాన్నగారితో కలిసి హోంమంత్రి అమిత్ షా గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నాను. డీప్‌ఫేక్ వల్ల కళాకారులపై, పరిశ్రమపై పడుతున్న తీవ్ర ప్రభావం గురించి మేం వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించడం ప్రోత్సాహకరంగా ఉంది. ఈ అంశాన్ని ప్రభుత్వం వెంటనే పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన ఇచ్చిన హామీ మాకు ఎంతో ధైర్యాన్నిచ్చింది. మా ఆందోళనను అర్థం చేసుకుని, మద్దతు తెలిపినందుకు ఆయనకు కృతజ్ఞతలు" అని తెలిపారు.

ఏపీలో పరిషత్ పోరు

ఒకటి తరువాయి

పాటు సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ ఏర్పాట్ల కోసం నవంబర్ 4న, పోలింగ్ నిర్వహణ కోసం నవంబర్ 5న సెలవు దినాలుగా ప్రకటించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగించే పాఠశాలలకు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సెలవులు వర్తిస్తాయి. కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా పోలింగ్ జరిగే ప్రాంతాల పరిధిలోని ప్రైవేట్ సంస్థల ఉద్యోగులకు, దుకాణాల్లో పనిచేసే కార్మికులకు కూడా నవంబర్ 5న వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించింది. వాస్తవానికి ఈ ఎన్నికల పోలింగ్ నవంబర్ 3న జరగాల్సి ఉండగా, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌లో మార్పుల కారణంగా వాయిదా పడింది. ప్రస్తుతం నవంబర్ 5న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 46,045 మంది, 659 జెడ్పీటీసీ స్థానాలకు 4,770 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీతో పాటు జనసేన, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం : జగన్

ఒకటి తరువాయి

బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించడం దారుణమని జగన్ అన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే కంటితుడుపు చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వాటిని స్వేచ్ఛాయుత ఎన్నికలు అంటారా? అంటూ ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు కేవలం పులివెందులకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని జగన్ తెలిపారు. కడప, తిరుపతి, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లతో పాటు మాచర్ల, కుప్పం, పుత్తూరు, నంద్యాల వంటి అనేక మున్సిపాలిటీల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని... గెలుపు ఆలస్యమైనా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

బెంగళూరు ఆసుపత్రికి జగన్.. రాప్తాడు బాధితురాలికి పరామర్శ

అనంతపురం జిల్లా రాప్తాడులో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. బాధితురాలు ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితి, ఆమెకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్టోబర్ 31న రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదిలోనే బాధితురాలిపై ఓ ఉన్మాది (రంపపు మిషన్)తో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనలో బాలిక తీవ్రంగా గాయపడింది. మెరుగైన చికిత్స కోసం ఆమెను బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి : షర్మిల

అమరావతి , నవంబర్ 02 (గ్లోబల్ వార్త) : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి భారీ ఎత్తున రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "రిగ్గింగ్ అనే పదానికి కూటమి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చింది. రిగ్గింగ్ చేయడంలో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మరిపించారు. ప్రజల్లో మద్దతు లేక, ఓటమి భయంతోనే బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లతో గెలవాలని చూడటం సిగ్గుచేటు" అని షర్మిల విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని బానిసగా చేసి, ప్రజల తీర్పును అపహాస్యం చేశారని, ఇది దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని ఆమె అభివర్ణించారు. ఒకవైపు పారదర్శకత అని నీతులు చెబుతూ, మరోవైపు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను శాసించడం ఎలాంటి ప్రజాస్వామ్యమని షర్మిల ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా భయానక పరిస్థితుల్లో, దాడులు, దౌర్జన్యాల మధ్య ఎన్నికలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు జరిగినట్లు వీడియో ఆధారాలు ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో వెంటనే పోలింగ్ రద్దు చేసి, రీ-పోలింగ్ నిర్వహించాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ ఫుటేజ్‌లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అక్రమాలకు సహకరించిన రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, పోలీసులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

'మురసు' తుపాను కల్లోలం

ఒకటి తరువాయి

ఈదురు గాలులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ గాలుల తీవ్రతకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగే ప్రమాదం ఉందని, సమాచార వ్యవస్థలకు అంతరాయం కలగవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. తుపాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారి, అలలు ఉవ్వెత్తున ఎగిసిపడే అవకాశం ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా, మురసు తుపాను ప్రభావం ప్రకాశం జిల్లాపై అధికంగా ఉండే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. జిల్లాలోని పలు మండలాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. కొత్తపట్నం, ఒంగోలు రూరల్, చినగంజాం మండలాల్లో అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని రెడ్ అలర్ట్ జారీ చేసింది. వీటితో పాటు నాగులుప్పాడు, ఒంగోలు అర్బన్, వేటపాళెం, టంగుటూరు, సింగరాయకొండ, ఉలవపాడు, మద్దిపాడు, గుడ్లూరు, జరుగుమిల్లి, సంతనూతలపాడు, కందుకూరు మండలాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ హెచ్చరికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైంది. పైన పేర్కొన్న మండలాల్లోని ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. తుపాను కదలికలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని RTGS, APSDMA అధికారులు తెలిపారు. అత్యవసర సహాయం కోసం ప్రభుత్వం మనమిత్ర (9552300009), కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 లను అందుబాటులో ఉంచింది. అలాగే, తుపానుకు సంబంధించిన తాజా సమాచారం కోసం »AWAREE యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రజలకు సూచించింది.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA,
ARUNODAYA OFFSET PRINTERS"#33-5-9, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA"PH: 0866-2431422, 9346504777
"E-MAIL: ARUNODAYAVJW@GMAIL.COM . EDITOR DONDLAVAGU BHAVYA. 08562-461571 APTEL/2026/A2902